


# నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటన


వలిగొండ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డి

సర్పంచులకు సన్మానం చేయనున్న మంత్రి


2వ పేజీలో..


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 28, డిసెంబర్ 2025 | 16 పేజీలు

రికార్డు స్థాయిలో వానకాలం ధాన్యం కొనుగోళ్లు

# లక్ష్యాన్ని.. అధిగమించి

- 48 వేల 99 మంది రైతుల నుంచి 3.14 లక్షల ధాన్యం సేకరణ
- ఇప్పటివరకు రైతుల ఖాతాలో 746.41 జమ
- తుది దశకు చేరుకున్న తూకాలు
- 330 కొనుగోలు కేంద్రాల్లో 282 సెంటర్లు క్లోజ్
- మరింత సేకరించే పనిలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** వానకాలం సీజన్‌లో జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోళ్లు నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించి రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 48,099 మంది రైతుల నుంచి 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను అధికారులు సేకరించారు. ప్రారంభంలో అంచనా వేసిన లక్ష్యంతో పోలిస్తే కొనుగోళ్లు గణనీయంగా పెరగడం వ్యవసాయ రంగంలో ఉత్సాహాన్ని నింపుతోంది. అనుకూల వాతావరణం, సాగునీటి లభ్యత, ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలే అధిక దిగుబడులకు కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు.

**రూ.746.41 కోట్లు రైతుల ఖాతాల్లోకి...**

ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది. ఇప్పటివరకు రూ.746.41 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగింది. తూకాలు పూర్తైన

2 లో..




2 లో..

# పంచాయతీరాజ్ చట్టం.. పకడ్బందీగా అమలు

- పాలకవర్గాలకు అధికారాలతో పాటు పెరిగిన బాధ్యతలు
- రెండు మాసాలకోసారి గ్రామసభ తప్పనిసరి
- చట్టంలోని అంశాలు అమలు చేయకపోతే పాలకవర్గాల రద్దు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. పల్లె సీమలు అభివృద్ధికి పట్టుగొమ్మలు. గ్రామ పంచాయతీల వ్యవస్థ దేశంలో మొదటిసారిగా రాజస్థాన్ రాష్ట్రంలో అమలు చేయగా రెండవది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 1959లో బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనల మేరకు గ్రామపంచాయతీలను ప్రారంభించారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధిస్తుందని ఉద్దేశంతో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టి అమలు చేశారు. చట్టాలను కూడా ప్రవేశపెట్టి అమలు చేశారు. పంచాయతీరాజ్ చట్టాలు పకడ్బందీగా అమలు జరిగినప్పుడే పాలకవర్గాలు కూడా తమ విధులను బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేస్తారు.



2 లో..

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ రూరల్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బిసి కాలనీ వద్ద చేపట్టిన ఖియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలఖి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం అకాడమీ జూన్ లో ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాలతో సహా పూర్తి చేయాలని ఇంజనీర్, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల

## లక్ష్యానికి అధిగమించి...

**(మొదటి పేజీ తరువాయి..)**

వెంటనే మిగిలిన రైతులకు కూడా దశలవారీగా చెల్లింపులు జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ చెల్లింపులతో రైతులు అప్పులు తీర్చుకోవడంతో పాటు, రాబోయే యాసంగి సీజన్‌కు సిద్ధమయ్యే అవకాశాన్ని పొందుతున్నారు.

**తుది దశకు చేరుకున్న కొనుగోళ్లు...**

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 330 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 282 కేంద్రాల్లో కొనుగోళ్ల పూర్తయ్యి క్లోజ్ చేయడం జరిగింది. మిగిలిన కేంద్రాల్లో కూడా ధాన్యం తూకాలు, రవాణా ప్రక్రియలు తుది దశకు చేరుకున్నాయి. మరోవైపు ఇంకా వచ్చే ధాన్యాన్ని స్వీకరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. వానాకాలంలో ఎదురైన భారీ వర్షాలు, తడిసిన ధాన్యం, రవాణా ఆలస్యాలు వంటి సమస్యలు ఉన్నప్పటికీ కొనుగోళ్లను నిలిపివేయకుండా కొనసాగించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తాత్కాలిక నిల్వ షెడ్లు, గోడౌన్ సదుపాయాలు కల్పించడం వల్ల ధాన్య నష్టం గణనీయంగా తగ్గింది.

**మరింత ధాన్యం కొనుగోలు చేసే పనిలో అధికారులు...**

ఇప్పటికే లక్ష్యాన్ని అధిగమించినప్పటికీ, రైతుల నుంచి వచ్చే మరింత ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, ఆదేశాల మేరకు రెవిన్యూ అదనపుకలెక్టర్ జి .వీరారెడ్డి, సివిల్ సప్లై సంస్థ మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై శాఖ అధికారి రోజా రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీధర్ సారధ్యంలో నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోళ్లు కొనసాగించాలని జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**రైతుల్లో సంతృప్తి...**

గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి కొనుగోలు ప్రక్రియ వేగంగా సాగుతోందని రైతులు అభిప్రాయపడుతున్నారు. తూకాలు, చెల్లింపుల్లో ఆలస్యం తగ్గడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని పలువురు రైతులు పేర్కొన్నారు. మొత్తంగావానకాలం ధాన్యం కొనుగోళ్లలో జిల్లాలో సాధించిన ఈ విజయం రైతు సంక్షేమానికి అద్దం పడుతోంది. తుది దశకు చేరుకున్న కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై సమగ్ర నివేదికను విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వాస్తవంగా ఈ వానకాలం సీజన్లో మూడు లక్షల ధాన్యం వస్తుందని అంచనా వేసినప్పటికీ ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి రికార్డు స్థాయిలో 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. మరో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు .

## పంచాయతీరాజ్ చట్టం... పకడ్బందీగా అమలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ క్రమంలోనే నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 ఎన్నో లక్ష్యాలను, బాధ్యతలను నిర్దేశించింది. వీటిని సరిగా నిర్వహించకపోతే కేటాయించిన నిధులను సక్రమమైన పద్ధతిలో ఖర్చు చేయకపోతే సర్పంచుల తొలగింపు తో పాటు పాలకవర్గాలను రద్దుచేసే అవకాశాన్ని నూతన చట్టంలో పొందుపరిచారు. ఐదు సంవత్సరాల కార్య చరణ ప్రణాళికలను రూపొందించుకొని అందుకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుంది. సర్పంచులు, పాలకవర్గాలు ప్రజలకు జవాబు దారిగా వ్యవహరించేలా ఈ చట్టంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అధికారులతో పాటు బాధ్యతలు కూడా నూతన పాలకవర్గాలకు పెరిగాయి. రెండు మాసాలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించాలి. విధుల నిర్వహణలో నిరక్ష్యంగా వ్యవహరించే పాలకవర్గాలపై వేటువేయక తప్పదు. కొత్త చట్టంలో సర్పంచులకు పూర్తిస్థాయి కార్యనిర్వహణాధికారాలతో పాటు ఉపసర్పంచులకు చెక్ పవర్ను కూడా అమలు చేస్తున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సర్పంచ్లతోపాటు వార్డు మెంబర్లను కూడా భాగస్వాములను చేశారు. పచ్చదనం, పరిరక్షణ, మొక్కలు నాటడం, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయింపు ప్రధాన బాధ్యతలుగా పాలకవర్గాలు గుర్తించాలి. రెండు మాసాలకోసారి గ్రామానికి సంబంధించి సమస్యలను, అభివృద్ధి పనులను గ్రామ సభల్లో చర్చించాలి. వరుసగా మూడు పర్యాయాలు గ్రామసభలు నిర్వహించకపోతే సర్పంచులను బాధ్యతల నుండి తొలగిస్తారు. పాలకవర్గాలు ప్రతినెల సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించాలి. ఇంటి ఎదుట చెత్త వేస్తే సదరు ఇంటి యజమానికి 500 రూపాయలు జరిమానా విధించే అధికారం కల్పించారు. మురుగు నీటిని పైపులైన్ల ద్వారా రహదారుల మీదకు వదిలితే 5000 రూపాయలు జరిమానా విధించే అధికారం కల్పించారు. పంచాయతీలు అక్రమ లేఔట్లకు అనుమతిస్తే మొత్తం పాలకవర్గాన్నే రద్దు చేసే అవకాశాన్ని చట్టంలో కల్పించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించరాదు. భవనాల నిర్మాణంలో అనుమతి ఇచ్చే విషయంలో కూడా చట్టంలో పొందుపరిచిన అంశాలను అనుసరించాలి. లేనిపక్షంలో పాలకవర్గాలపై చర్యలు తప్పవు. పంచాయతీరాజ్ చట్టం 2018 లో మరిన్ని అధికారాలు, బాధ్యతలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. పంచాయతీలు ఇతర కమిటీల్లో ఆమోదించిన తీర్మానాల అమలుకు కార్యదర్శుల విధులపై సర్పంచుల పర్యవేక్షణ ఉంటుంది. చెల్లింపుల విషయంలో పంచాయతీ తీర్మానాలకు లోబడి సర్పంచి పని చేయాలి. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా సర్పంచులు చూసుకోవాలి. పారిశుద్ధ్య కార్మికులు విధులకు సక్రమంగా హాజరవుతున్న విషయాన్ని సర్పంచులు పర్యవేక్షి ంచాలి. ప్రతి గృహంలో మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాలి. పాడుబడ్డ బావులు నీటి గుంటలు పూడ్చి వేయించాలి. నూరు శాతం పన్నులు వసూలు చేయించాలి. పంచాయతీ రికార్డులు వీధి దీపాల నిర్వహణ జనన మరణ రికార్డుల నిర్వహణ చూసుకోవాలి. సర్పంచులందరూ గ్రామాల్లోనే నివాసం ఉండాలి. పంచాయతీ కార్యాలయాలకు తప్పనిసరిగా హాజరు కావాలి. సర్పంచులు విధుల నిర్వహణలో విఫలమవుతే వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చారు. తర్వాత కలెక్టర్ సదరు సర్పంచును పదవి నుంచి తొలగించవచ్చు. పంచాయతీల నిర్వహణకు కలెక్టర్, పంచాయతీరాజ్ కమిషనర్, ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలు పట్టించుకోకపోతే విధులనుంచి సర్పంచులను తొలగించవచ్చు. గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేస్తే ఒకసారి సర్పంచ్ గా తొలగిస్తే ఆరు సంవత్సరాల పాటు సర్పంచిగా పోటీ చేసే అవకాశం లేకుండా అనర్హత వేటు వేయవచ్చు. నూతన చట్టం ప్రకారము ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం, వాటి పరిరక్షణకు,అభివృద్ధి పనులకు, వీధి దీపాల నిర్వహణకు, డంపింగ్ యార్డ్, పారిశుద్ధం, స్మశానాల నిర్వహణకు మొత్తం నాలుగు స్టాండింగ్ కమిటీలను నియమించాలి. ఈ కమిటీలకు నలుగురు వార్డు మెంబర్లు చైర్మన్లుగా నియమించాలని పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్నారు. ఈ కమిటీల్లో మిగిలిన వార్డు సభ్యులతో పాటు గ్రామంలో పని చేసే యువత, మహిళా సంఘాల సభ్యులు కూడా భాగస్వాములు కావచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు 33 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉన్నాయి. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం నూతన పాలకవర్గాలు అభివృద్ధి పనులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. చట్టంలో పొందుపరిచిన అంశాలన్నీ పూర్తిస్థాయిలో అమలుపరిచే విధంగా అధికారాలతో పాటు బాధ్యతలను విస్మరించకుండా పనిచేసేలా పాలకవర్గాలు అడుగులు వేస్తున్నాయి.

# మత్స్యకారుల ఆర్థిక బలోపేతం ప్రభుత్వ సంకల్పం

## మణుగూరులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27**

మత్స్యకారులను ఆర్థిక బలోపేతం చేయ డమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని పెనపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండ లంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్య కారుల జీవనోన్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యం చెరువులు, కాలువలు, జలాశయాలను సమర్థవంతంగా వినియోగించి మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమిచ్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ ద్వారా మంజూరైన చేప పిల్లలు మత్స్యకార కుటుంబాలకు స్థిర ఆదాయం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు , డీటీ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు,, మత్స్యశాఖ సూపరింటెంట్ సయ్యద్ కాజా నూరుద్దీన్ , ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ కోటేశ్వరరావు , మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, ఇంజినీర్, కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో నేడు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11:30 నిమిషాలకు వలిగొండలో రోడ్డు ప్రారంభోత్సవం చేసి అనంతరం 11:45 నిమిషాలకు సుంకి శాల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని మంత్రి సందర్శిస్తారు .అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం చేయనున్నారు .ఈ సందర్భంగా వలిగొండ మండలంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేయనున్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షి స్తున్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు పార్టీ శ్రేణులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లతో పాటు ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సన్మానం చేయనున్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునివ్వనున్నట్లు తెలుస్తోంది. మంత్రి పర్యటనతో వలిగొండ మండలంలో అభివృద్ధి పనులకు మరింత ఊపొస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మెడికల్ బోర్డులో అందరికి న్యాయం చేయండి

### మెడికల్ బోర్డుని మరోసారి నిర్వహించి అందరిని అన్ఫిట్ చేయాలి

### డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు

**కొత్తగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ (పా)ని మాజీ మంత్రి హరీష్ రావు కలిసి మాట్లాడారు. సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని, మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికీ న్యాయం చేయాలని కోరడం జరిగింది. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ... ఎప్పుడో1998లో బందు పెట్టేన తండ్రి కొడుకులు ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ గారు కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ గారు నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డు లు నిర్వహిస్తామని 250 గజాల స్థలం ఇప్పిస్తామని, 30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటియుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటు వంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

# సమాచారం కోరిన వెంటనే అధికారులు స్పందించాలి

## దేశాల భూపాల్ రెడ్డి

**నార్కట్పల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త** సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న కార్యక్రమాల సమాచారం తెలుసుకునేందుకు ఉపయోగపడేటువంటి ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకునేలా సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవ సమితి కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ సమాచార హక్కు కమిషనర్ దేశాల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నార్కట్పల్లి వివేరా హోటల్ లో సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవా సమితి కార్యకర్తలతో తేనీటి విందును ఏర్పాటు చేసి మాట్లాడారు. తన పదవి కాలమందు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని,అధికారులకు సకాలంలో స్పందించాలని తెలియపరుస్తానని అన్నారు. అనంతరం ఆయనను సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవా సమితి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షబ్బీర్ హుస్సేన్, కోశాధికారి అద్దంకి శ్రీశైలం చారి, జిల్లా సభ్యులు జాన్ మహమ్మద్, బిళ్ళ కంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, బండారు రమేష్, చల్ల వాసుదేవ్,ఇడుకుల్ల బిక్షమయ్య, బండారు శ్రీనివాస్, చల్లా సతీష్, కందగట్ల శ్రీనివాస్, కోటేశ్వరరావు,అరుణ జ్యోతి, శంకర్,రమేష్,నాగ చారి, గార్దాసు వెంకటేశ్వర్లు, ఆజాము తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణా సమాచార హక్కు కమిషనర్ శ్రీ



భూపాల్ రెడ్డి గారిని వివేరా హోటల్ లో సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవ సమితి కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. కమిషనర్ గారు యిచ్చిన టీ పార్టీ విందులో కమిషనర్ దశా దిశా చేయడం జరిగింది. సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవ సమితి కార్యకర్తలు గారికి సన్మాన కార్యక్రమం జరిగినది శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. నా పదవీకాలం యందు మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారు అధికారులకు సకాలములో స్పందించాలని తెలియపరచడం జరుగు తుంది. సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవ సమితి కార్యకర్తలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షబీర్ హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి అద్దంకి శ్రీశైలం చారి, జిల్లా మెంబర్లు జాన్ మహమ్మద్ , కోటేశ్వరరావు ,అరుణ జ్యోతి, శంకర్, రమేష్ నాగాచారి . గర్దాసు వెంకటేశ్వర్లు,ఆజాము,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఘనంగా పడిపూజ మహోత్సవం

### పలు సంస్థల ఆధ్వర్యంలో ఘన సన్మానం ..

### పొన్నుకులను బహుకరించిన అయ్యప్ప సేవా సంస్థ ..

### ముఖ్యఅతిథిగా డాక్టర్ కృష్ణ కౌండిన్య



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 27** నార్కెట్పల్లి ఓసిటిఎల్ గ్యాస్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ పందోట సోమయ్య గురు స్వామి 18వ సారి మాల ధారణ సందర్భంగా వారి నివాసంలో పడిపూజ కార్యక్రమాన్ని , శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవస్థానం నార్కెట్పల్లి దేవస్థాన వ్యవస్థాపక గురు స్వాములు బెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి విగ్రహాన్ని కాలనీలోని ఉప్పల్ మైసమ్మ దేవాలయం నుండి పడి ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అయ్యప్ప స్వామి అభిషేకాలు, అష్టోత్తరాలు పాడిపూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో 18 పడి సందర్భంగా పొన్ను కర్రలు అందజేసి ఘనంగా సత్కరించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా గౌరవ అధ్యక్షులు కొండూరు కృష్ణమాచారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వ్హించారు. శ్రీ శ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి అనంత ఆచార్యులు ఆధ్వర్యంలో సన్మాన పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. నార్కెట్పల్లి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంకు చెందిన గురు స్వామి ఐత రాజు యాదయ్య బెల్లి వెంకన్న చిట్యాల రవి చందర్ పెరుమళ్ళ రవి తదితర స్వాములు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆదర్శ కాలనీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.సన్మాన కార్యక్రమంలో నల్గొండ పట్టణ గురుస్వామి మేడం విశ్వ ప్రసాద్, కట్టంగూర్ అయ్యప్ప దేవాలయం పూల స్వామి పుట్టవత్తుల కృష్ణమూర్తి గురుస్వామి, దేవుని నరసింహ గురు స్వామి, బాబు గురుస్వామి , పిల్లలమర్రి ఉపేందర్, పర్వతం రామకృ ష్ణ కోట శ్రీనివాస్, నగేష్ ఇంద్రయ్య, రమేష్,, శివ వెంకట్ రెడ్డి బుచ్చిరెడ్డి నరేష్ విగ్నేష్ గోపాల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 34వ మండల పూజ

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 27**

నకిరేకల్లో పన్నాలగూడెం పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం రోజు అయ్యప్ప స్వామి మండల పూజ ను కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు వేద పండితులు తాంత్రి బ్రహ్మశ్రీ కుసుమ ప్రదీప్ కుమార్ గురు స్వామి గుడి పూజారులు వావిలాల నాగపనిశర్మ వావిలాల త్రినేత్ర నాగాంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు ఉదయం సుప్రభాత సేవ గణపతి హోమం ద్వాజరోహణ 25 కలశములతో మూలవిరాట్ అభిషేకం కలశ పూజ అభిషేకం కలిసాభిషేకం ఆలయ ద్వారా బంధం సాయంత్రం ఐదు గంటలు నగర సంకీర్తన దీపారాధన క్రి సంధ్య మహారథి పుష్పాభిషేకం సాయంత్రం 8 గంటలకు 18 కలిశాలతో మహా పడిపూజ నైవేద్యం హారతి 9 గంటలకు గురుస్వామి శేషరాజుపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో అగ్నిగుండ ప్రవేశం నైట్ 10 గంటలకు హరిహరాసనం ఆలయ ద్వారబంధనం వేదమంత్రాలతో నిర్వహించారు అనంతరం అయ్యప్ప భక్తి పాటలు తో ఆటపాటలు భజనలతో భక్తి పారవశ్యంలో పరవశించి పోయారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ చేశారు ఈ



పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి మండల పూజ కన్వీనర్ లక్ష్మణ్ గౌడ్ నారికేల గురుస్వామి 18 వ పడి గురుస్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ వీరేశం దైద రవీందర్ ప్రసన్న రాజ్ సత్తిరెడ్డి కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ కౌన్సిల్ శ్రీనివాసరెడ్డి వీరు సైదులు శ్రీనివాస్ బిక్షం రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి గురు స్వాములు ఆరాల వెంకన్న స్వామి



నారి రామచంద్రస్వామి శేషరాజుపల్లి వీరస్వామి రాజు స్వామి లక్ష్మీకాంత్ స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి నడికుడి హేమంత్ స్వామి నడికుడి సురేష్ స్వామి నడికుడి యశ్వంత్ స్వామి సైదులు స్వామి నాగేంద్ర రెడ్డి స్వామి సైదిరెడ్డి స్వామి అఖిల్ రెడ్డి స్వామి మహేష్ స్వామి రామస్వామి మహేష్ స్వామి లక్ష్మీకాంత్ స్వామి సంతు స్వామి రాజు స్వామి సాయికుమార్ స్వామి నకిరేకల్ పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని




# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు.

**మాడుగులపల్లి, డిసెంబర్ 27 ప్రభాత వార్త**





మాడుగులపల్లి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ సెంటర్ వద్ద, రాష్ట్ర రహదారి పై రోడ్డు దాటుతున్న అదే గ్రామానికి చెందిన, కొండా నాగరాజు (బన్నీ ) 35, అనే వ్యక్తిని వేగంగా మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న, తమిళ నాడుకు చెందిన, టీ ఎన్ 20 డి కే 4438 అను నంబర్ గల అశోక్ లే ల్యాండ్ వాహనం డీకొట్టడం తో, తీవ్ర గాయలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు,అదే ప్రమాదంలో మాడుగులపల్లి జీ పి బిల్ కలెక్టర్ నరేందర్ కు తీవ్ర గాయాలు అయినట్లు చికిత్స నిమిత్తం నల్గొండలోని ఐ కాన్ ఆసుపత్రి లో చేర్చినట్లు, మృతుడి భార్య కొండా రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నారని, అందరితో కలివిడిగా ఉంటూ గ్రామంలో, ఫోటో గ్రాఫర్ గా, వాటర్ ప్లాంట్, టెంట్ హౌస్ నడుపుకుంటూ ఉండే బన్నీ అని పిలవబడే నాగరాజు ఆకస్మాత్తుగ రహదారి పై ప్రమాదం లో మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

# మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల, వెంబావి గ్రామాల్లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జోగు సురేష్, గుణగంటి అలివేలువెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు పామనగుళ్ల సునిత, నక్క శివకుమార్, నాయకులు ఆదె నర్సింహ్మా, బుచ్చిరాములు, కంపె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త,**



మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకందారులు సద్వి నియోగం చేసుక కోవాలని కట్టంగూర్ మండలం లోని ఎర్సా ని గూడెం సర్పంచ్ ఆకిటి శంకర్ కోరారు. ఎర్సా ని గూడెం, పామనగుళ్ళ ఉప సర్పంచ్ బండారు నవనీతా, వార్డ్ నెంబర్ అనిత నాగమణి సాయి కూమార్ గ్రామాల్లో శనివారం జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోల్.యస్.ఏ. అరుణ, గోపాల మిత్రులు చెరుకు శ్రీనివాస్, సిబ్బంది కిరణ్, రేణుక, రైతులు చేరుకు నర్సింహా, కడారి మల్లయ్య, రామచంద్రయ్య, శ్రీను, భారత్ పాల్గొన్నారు.

# చలితో బెంబేలెత్తుతున్న జనం

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. గత 15 రోజులుగా చలి పెరగడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రంగా ఉంటుంది. సాయంత్రం ఐదు గంటలు అవగానే చలి మొదలవుతుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో చలి తీవ్రమోతుంది. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. చల్లటి నీటికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం వేడి నీళ్లతో స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏసీలు, కూలర్లు పూర్తిగా మూలన పడ్డాయి. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా వాడడం లేదు. రెండు మూడు దుప్పట్లు కప్పుకొని పడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీవ్ర చలికి వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. ముఖ్యంగా పూరిల్లు, పెంకుల గృహాలలో చలికి తట్టుకోలేకపోతున్నారు. భవనాల్లో మాత్రం కొంతమేరకు చలి తీవ్రత తగ్గుతుంది. షట్టర్లు, మంకీ క్యాప్ లు ధరిస్తున్నారు. ఉదయాన్నే చలిమంటలు కాపుకుంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు చలికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరో నాలుగు ఐదు రోజులపాటు చలి తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. రైతులు వరి నార్లు పోస్తున్నారు. ఉదయం ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతున్నందున నారుమడిలో నీరు మారుస్తూ సరైన పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నారుమడి దున్నే సమయంలో సేంద్రియ ఎరువులను, వర్మీ కంపోస్టులను వాడితే చలి తీవ్రతలోనూ నారుకు పోషకాలు అంది ఎదుగుదలకు తోడ్పడుతుంది. లేకుంటే రెండు గుంటల నారుమడికే రెండు కిలోల నత్రజని రెండు కిలోల భాస్వరం కిలో పొటాష్ వాడాలని అధికారులు సూచిస్తున్నారు. చలి అధికమైనప్పుడు జింకు లోపం వస్తుంది. జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. రాత్రి ఉష్ణోగ్రత 12 డిగ్రీల కంటే తక్కువగా ఉన్నప్పుడు నారు ఎదుగుదల లోపిస్తుంది. కొన్నిసార్లు చనిపోతుంది. రసాయన ఎరువులు వినియోగించాలి. చలి ప్రభావాన్ని తప్పించేందుకు నారుమడులపై రాత్రివేళ పట్టాలు కప్పి ఉదయం తీసివేయాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. రాత్రి నారుమడుల్లో నీటిని పూర్తిగా తీసి ఉదయం కొత్త నీటితో నింపాలని దీంతో నారుమడుల్లో ఎదుగుదల లోపం పోతుందని అన్నారు. చలి కాలము నారుమళ్ళలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని రైతులకు అధికారులు సూచిస్తున్నారు.

# విష సర్పాలు ప్రవేశిస్తున్న వైనం

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**





మండలంలోని కరివిరాల గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాలు కొంతకాలంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. గ్రామంలో 50 డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించారు. కోదాడ ఆర్డీవో సమక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహాలను కేటాయించారు. 50 గృహాల గాను 23 మంది మాత్రమే డబల్ బెడ్ రూమ్ గృహాల్లో ఉంటున్నారు. మిగిలిన 27 కుటుంబాలు నివాసం ఉండడం లేదు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోతుంది. పిచ్చి చెట్లు మొలుస్తున్నాయి. మురుగునీరు ప్రవహిస్తుంది. పందికొక్కులు, ఎలుకలు, విష సర్పాలు తిరుగుతున్నాయి. గృహాల్లో కి ప్రవేశిస్తున్నాయి. నివాసం ఉంటున్న వారి గృహాల్లోకి కూడా విష సర్పాలు ప్రవేశించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గృహాల ముందు నుండే మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో నివాసం ఉంటున్న వారు ముక్కు మీద వేలు వేసుకొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నిరుపయోగంగా ఉన్న గృహాలు మాత్రం దెబ్బ తింటున్నాయి. అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కేశ గాని భద్రయ్య అన్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో డబల్ బెడ్ రూమ్ గృహాలను కేటాయించి కూడా ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో చెరువు అలుగు పోస్తే డబల్ బెడ్ రూమ్ గృహాల మీదుగా వరద నీరు ప్రవహించి నివాసం ఉండేందుకు ఇబ్బంది కలిగిందన్నారు. ప్రస్తుతము డబల్ బెడ్ రూమ్ గృహాల్లో కి విష సర్పాలు ప్రవేశిస్తుండడంతో కరిస్తే పరిస్థితి ఏంటని నివాసం ఉంటున్న వారు ఆందోళన చెందుతున్నారు. గృహాలు కేటాయించిన వారంతా నివాసం ఉండేలా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని భద్రయ్య అధికారులను కోరారు.

## సహకార సంఘాల కమిటీ ల కు ప్రభుత్వం నామినేట్ చేయాలనే ఆలోచన విరమించుకోవాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

**మునగాల ,డిసెంబర్ 27, ప్రభాతవార్త :**




ప్రాధమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార సంస్థలకు ప్రభుత్వం కార్యకర్తలను నామినేట్ చేసి పాలకమండలి నియమించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. శనివారం మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి ) లకు ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నియామకాలను జరుపుతాము అనడంలో అర్థం లేదన్నారు. రైతులు సమిష్టి గా నిర్వహించే సొసైటి ల పాలకమండలి ఇప్పటి వరకు రైతు సభ్యులు తమ ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎంపిక జరుగుతుంది అని తెలిపారు .నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలను నామినేట్ చేసి సహాకార వ్యవస్థను ధ్వంసం చేయుటకు ప్రయాత్నాలు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఎన్నికల ఖర్చులు, గొడవలు నివారణకే ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పటం సహేతుకం కాదన్నారు. పాత పద్ధతి లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి



**కోదాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాల తో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యర్రా శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కుడపు బాబు, యాద సుధాకర్, వంగవీటి గురునాథం, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లాప్రకాష్ పాల్గొన్నారు.




# తెల్లబెల్లిలో ఉచిత వైద్య శిబిరం



**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో పత్రం శ్రీకాంత్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. సర్పంచ్ ఇమళ్లపంగు సరోజినీ రంగయ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. ట్రస్టు నిర్వహించే ఉచిత వైద్య సేవలను విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నలమాద వీరబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, ఆశా వర్కర్ శైలజ, మాజీ సర్పంచ్ దేవ బత్తిని వెంకట నరసయ్య, సిపిఎం నాయకులు వీరబోయిన సైదులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధనకు ఆందోళన

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

జరగబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 29న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కోరారు. కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు అందజేయనున్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్, బిజెపి మోసం చేశాయని బీసీ సంఘాల నాయకులు అన్నారు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం సీట్లు గెలిచి సత్తా చాటామన్నారు. జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తన నిబద్ధతను చాటుకోవాలని బిజెపి బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కృషి చేయాలని బీసీ సంఘాల నాయకులు కోరారు. బీసీల హక్కుల సాధనకు దశాబ్ద కాలంగా పోరాటాన్ని సాగిస్తున్నారు. దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీసీ సంఘాల నేతలు పేర్కొన్నారు.

## విద్యార్థుల కు సేవా భావం తోడ్పడుతుంది

**మునగాల ,డిసెంబర్ 27, ప్రభాతవార్త**



:విద్యార్థులకు సేవా భావం తోడ్పడుతుందని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం శనివారం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులకు గుర్తింపుతో పాటు సమాజం పట్ల శ్రద్ధ పెరిగి సేవాభావం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యత యుతంగా మెలిగెందుకు ఉపకరిస్తుంది అన్నారు. ఎవరో వచ్చి పని చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరు తమవంతుగా బాధ్యత నెరవేర్చుకుని గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఉప సర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, గ్రామ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ కార్యక్రమాన్ని పెంపక దారులు సద్వినియోగం చేసుకోవాలి



**తుంగతుర్తి. డిసెంబర్ 27. ప్రభాతవార్త:**
మేకల పెంపకం దారులు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలో శనివారంప్రాంతీయ పశువైద్యశాల తుంగతుర్తి లో గొర్రెల ,మేకలకు ఉచితంగా నట్టల నివారణకు మందులను తాగించడం కార్యక్రమాన్నీ ప్రారంభించి మాట్లాడుతూ అందరూ గొర్రెల , మేకల పెంపకదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మందలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 3500 గొర్రెలకు 750 మేకలకు నట్టల నివారణ మందు తాగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ బి.రవి ప్రసాద్ ,పశుమిత్ర గణేష్ , గొర్రెల పెంపకదారులు ఉప్పుల ఇస్తారి, మల్లమ్మ ,వెంకన్న ,బొంకూరి నవీన్ , గణేష్, గంగరాజు ,మున్న సందీప్ ,బోర లింగన్న, మహేష్ ,లింగయ్య ,బొంకూరి ఎల్లయ్య ,బొజ్జ వెంకట్ నరసయ్య ,రవి ,సోమయ్య ,కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 27:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అనుముల మండలం పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కొల్లు నరసింహారెడ్డి అన్నారు. శనివారం కొల్లు నరసింహారెడ్డి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల కోసం 9000 రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, ఉమా రెడ్డి, వినోద, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

**డీఎస్పీ బాలాజీ నాయక్**




**హాలియా, (తిరుమలగిరి సాగర్) ప్రభాతవార్త డిసెంబర్ 27**
నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని వనపర్తి డీఎస్పీ ఆంగోత్ బాలాజీ నాయక్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం రంగుల గ్రామంలో గెలిచిన సర్పంచ్ ఆంగోతు గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ ఆంగోతు బంగారి మన్య నాయక్, పాలకవర్గంతో పాటు మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసులను డీఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తగాదాలకు తావివ్వకుండా సమన్వయంతో గ్రామ అభివృద్ధిని చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని ఆయన సూచించారు ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని ఆయన సర్పంచులను కోరారు. అభివృద్ధిలో రంగుల్ల గ్రామపంచాయతీని అగ్రగామిగా నిలపాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమ వంతు సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరక్ష్యం ఖరీదు నిండు ప్రాణం...

**మంచి నీరు అనుకోని కొడుక్కి కెమికల్ ద్రవం ఇచ్చిన తల్లి..తాగి మృతి చెందిన తనయుడు..మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో హృదయ విదారక సంఘట**

**మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త**





ఆసుపత్రి నిర్వాహకుల నిర్లక్ష్యం ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మంచి నీటి క్యాన్ పక్కనే కెమికల్ ద్రావణం ఉన్న క్యాన్ ఉంచగా....రెండు ఒకేలా భావించిన ఆ తల్లి...జ్వరంతో ఉన్న కొడుక్కి టాబ్లెట్ వేసి తాపించింది. కెమికల్ ద్రవం తాగిన కొడుకు కండ్ల ముందే మృతి చెందిన హృదయ విధారక సంఘటన శనివారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అనుముల మండల కేంద్రానికి చెందిన సంద్రాల సత్యనారాయణ, రామలింగమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు సంద్రాల గణేష్ (19) హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సెలవుల సందర్భంగా ఇంటికి వచ్చిన గణేష్ కి జ్వరం బారిన పడగా, మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు శనివారం ఉదయం తీసుకొచ్చారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో పరీక్షి ంచిన సిబ్బంది జ్వరం ఉండడంతో డాక్టర్ వచ్చేలోపు ఒక డోలో టాబ్లెట్ వేసుకోమని సూచించారు. అందులోని మెడికల్ షాప్ లో టాబ్లెట్ కొనుగోలు చేసిన తల్లి రామలింగమ్మ మంచి నీళ్లకోసం కూలర్ ఫ్రిజ్ వద్దకు వెళ్లగా అందులో నీళ్లు లేవు. పక్కనే బాత్రూం లు కడిగేందుకు వాడే కెమికల్ ద్రవం తో నిండిన తెల్లటి క్యాన్ ఉంది. అందులో ఉన్నవి కూడా మంచి నీళ్లు అని బావించిన తల్లి రామలింగమ్మ, వాటిని గ్లాస్ లో తెచ్చి టాబ్లెట్ వేసుకునేందుకు కొడుక్కు ఇచ్చింది. వాటిని తాగిన కొద్ది సేపటికే గణేష్ వాంతులు చేసుకొని పడిపోయాడు. గమనించిన ఆసుపత్రి సిబ్బంది పక్కనే ఉన్న మరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించగా, పరీక్షి ంచిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన: గణేష్ మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు , బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాస్పిటల్ వద్దకు చేరుకొని న్యాయం చేయాలని ఆందోళన చేశారు. హాస్పిటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగానే తన కొడుకు చనిపోయాడని తల్లిదండ్రులు సత్యనారాయణ, రామలింగమ్మలు ఆరోపించారు. నీళ్ల డిస్పెన్సరీ పక్కన కెమికల్ ద్రవం క్యాన్ ఉంచటం ఏంటని ప్రశ్నించారు. జ్వరం వచ్చిన కొడుకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హాస్పిటల్ కి వస్తే హాస్పిటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా తన కొడుకు చనిపోయాడని కన్నీటి పర్యంతమయ్యారు. నిండు నూరేళ్ళ బతకాల్సిన తన కొడుకు కళ్ళ ముందటే విగత జీవిగా పడి ఉండడం తల్లిదండ్రుల రోదనలతో ప్రతి ఒక్కరిని కలచి వేశాయి. ఘటన స్తలికి వచ్చిన పోలీసులు బందోబస్తు కల్పించగా న్యాయం చేస్తామన్న వైద్యుల హామీ తో ఆందోళన విరమించారు.




# మంచినీటి సమస్యను తీర్చడానికి బోర్ వేయించిన సర్పంచ్



**తుంగతుర్తి. డిసెంబర్ 27. ప్రభాతవార్త:**
గానుగు బండ గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో నీటి ఎద్దడిని గుర్తించిన సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ కి. మిషన్ భగీరథ వాటర్ రాని కారణంగా శాశ్వత పరిష్కారం కోసం నూతన బోరు వేయించి పైపులైను ను ఏర్పాటు చేశారు. శనివారం బోరు ప్రారంభించారు . గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పైపులైను వేయిస్తున్నానని అన్నారు. గ్రామంలో ఐదు సంవత్సరాల కాల పరిమితిలో ఒక్కొక్క పనిగా ప్రజలకు ఇచ్చిన హామీని నేరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన హోమం



**తుంగతుర్తి . డిసెంబర్ 25. ప్రభాతవార్త:**
కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో గోవింద స్వాములు సుదర్శన హోమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గోవింద స్వాములు 40 రోజులు తమ తమ గృహాలలో ప్రత్యేక పీఠములు ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి 41వ రోజు ఆలయంలో హోమం నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో గోవింద స్వాములు శ్రీకాంత్, వడ్లకొండశ్రీనివాస్, వడ్లకొండ మంజుల. గణేష్, సంజీవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 27. ప్రభాతవా**
మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు లకావత్ యాకు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు . 2019 నుండి 2024 వరకు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు .పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# అమ్మకు రాసిన ఉత్తరం.. విప్లవ మార్గంలో నడిచిన కుమారుడి

**పాక హనుమంతు అలియాస్ గణేష్ లేఖలో ప్రతిబింభించి కుటుంబం, పోరాటం,విప్లవ వారసత్వం**

చండూర్ రూరల్ ప్రభాతవార్త,

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్. డిసెంబర్ 25న ఒడిశా కాంథమాల్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన ఈ విప్లవ నాయకుడి జీవితం కేవలం ఒక రాజకీయ ప్రయాణం కాదు అది ఒక పేద రైతు కుటుంబం నుంచి మొదలైన పోరాట కథ. ఆ కథకు హృదయస్పర్శిగా నిలిచేది – ఆయన తన తల్లి కోసం రాసిన లేఖ.2022 సెప్టెంబర్లో తండ్రి మరణ వార్త తెలుసుకున్న అనంతరం,అప్పటికే అజ్ఞాత జీవితం గడుపుతున్న గణేష్ తన తల్లికి రాసిన ఈ ఉత్తరం ఒక కుమారుడి బాధను,ఒక విప్లవకారుడి ఆలోచనలను,ఒక తరతరాల పోరాట వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. పేదరికం లో పుట్టిన పోరాట చైతన్యంగణేష్ బాల్యం తీవ్రమైన పేదరికంలో గడిచింది.తండ్రి పొలం దున్నుతూ,తల్లి నాట్ల కూలీకి వెళ్లి కుటుంబాన్ని పోషించిన రోజులు,పస్తులు,అప్పులు,కష్టాలు ఇవన్నీ ఆయన జీవితంలో చెరగని జ్ఞాపకాలుగా మిగిలాయి.మీరు కడుపు కట్టుకొని మమ్మల్ని సాదిన తీరు నాకు ఎప్పుడూ గుర్తుంటుంది" అని తల్లిని ఉద్దేశించొ రాసిన మాటలు,ఆ తల్లిదండ్రుల త్యాగానికి సాక్ష్యంగా నిలుస్తాయి.తాత చెప్పిన కథలే విప్లవానికి భీజం వేశాయి.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న యోధుడు.దొరల దౌర్జన్యాలు,వెట్టిచాకిరీ, నైజాం పాలనలో జరిగిన అణచివేతలు – ఇవన్నీ చిన్నప్పుడే గణేష్ మనసులో చెరగని ముద్ర వేశాయి.నల్లగొండ జిల్లాలో సాగిన రైతాంగ పోరాట చరిత్ర.నక్స ల్బరి,శ్రీకాకుళ ఉద్యమాల కథలు..అతని ఆలోచనలను విప్లవ మార్గం వైపు మళ్లించాయి.చదువు వదిలి విప్లవ బాకాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయం లోనే మనలాంటి పేదల జీవితాలు మారాలి" అనే ఆలోచనతో 1981లో చదువును మధ్యలో వదిలి విప్లవోద్య మం లోకి అడుగుపెట్టారు. నిరంతర పోరాటమే తన మార్గమని ఎంచుకున్నారు.గణేష్ విప్లవ మార్గంలోకి వెళ్లిన తరువాపోలీసు దాడులు, వేధింపులు కుటుంబాన్ని వెంటాడాయి.తండ్రిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లిలొంగిపోవాలని ఒత్తిడి చేసినాఆయన తండ్రి తలవంచలేదు.నా కొడుకు పేదల కోసం పోరాడుతున్నాడని నాకు గర్వం"అని చెప్పిన తండ్రి ధైర్యవే ,గణేష్కు అతిపెద్ద బలం.వ్యక్తిగత బాధకంటే పెద్ద పోరాటంలేఖలో గణేష్ వ్యక్తిగత విషాదాన్ని ప్రతిభింబించింది. అరెస్టులు,యుద్ధం విప్లవకారుల జీవితంలోని అత్యంత విషాధకరమైన వాస్తవాలని లేఖలో ప్రస్తావించినట్లు చెబుతారు.ఈ లేఖ కేవలం తల్లికి రాసిన వ్యక్తిగత లేఖ కాదు,ఒక విప్లవకారుడి ఆత్మకథ.తరతరాల పోరాటానికి సాక్ష్యం. తల్లిదండ్రి,తాత ఈ ముగ్గురు ఇచ్చిన విలువలే తన 40ఏళ్ల విప్లవ జీవితానికి పునాదులని గణేష్ స్పష్టం చేశారు.డిసెంబర్ 25న ఎన్కౌంటర్లో మరణించిన పాక హనుమంతు అలియాస్ గణేష్.ఒక వ్యక్తి కాదు,ఒక తరం పోరాట కథ ముగిసింది.కానీ..అమ్మకు రాసిన ఈ లేవిప్లవ చరిత్రలోశాశ్వతంగా మిగిలిపోయే ఒక భావోద్వేగపుటగా నిలుస్తుంది.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా - ఓడిన వాళ్ళు నిరాశ చెందొద్దు.

**.మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

కొండమల్లేపల్లి, 27డిసెంబర్,ప్రభాతవార్త:



పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని,ఓడిన వాళ్ళు నిరాశ చెందవద్దని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండజిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం స్థానిక జనప్రియ గార్డెన్లో నిర్వహించిన కొండమల్లేపల్లి బిఆర్ఎస్పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు.

నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి గెలుపుకోసం కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలని,మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు.కారు గుర్తు లేకుంటేనే ఇన్ని గెలిచాం,రేపు కారు గుర్తుంటే ఎన్నో స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తుకు వస్తారని,అందుకే రేవంత్ రెడ్డి ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదని అన్నారు.ఆనాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని,కానీ రేవంత్ ఒడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు,కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయని అన్నారు..బీఆర్ఎస్ సర్పంచ్ల విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడని అన్నారు.90శాతం గెలవాల్సి న అధికారపార్టీ 50లోపే పరిమితమైంది అని విమర్శించారు.42 శాతం బీసీ రిజర్వేషన్ అని, రైతుబంధుఅని మోసం చేశారని, రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు పెట్టారని,రుణమాఫీ సగంమందికి కూడా కాలదని అన్నారు.సన్నవడ్లకు బోనస్ ఎగ్గొట్టారని,దళిత బంధు,కేసీఆర్ కిట్టు బంద్ అయిందని రవీంద్రకుమార్ తెలిపారు.మహిళలకు ఫ్రీబస్అని పురుషులకు డబల్ టికెట్ కొడుతున్నారని అన్నారు.పల్లె ప్రకృతి వనాలు,డంపుయార్డులు అన్నీ మూలకు పడ్డాయని ఆయన గుర్తు చేశారు.గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు కాబట్టే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని,మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు..గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని తెలిపారు.మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని,అభివృద్ధి పథంలో మన గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని ఆయన తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు.మండల అధ్యక్షులు రమావత్ దాస్రునాయక్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్,వడత్య రమేష్,కాదారి అంజయ్య,గాజుల ఆంజనేయులు,రమావత్ రమేష్,ఇస్లావత్ అభిషేక్ నాయక్,సర్పంచులు రమావత్ తులిసీరామ్,కావాటి వెంకటేష్, రమావత్ దిప్ల,రావుల వెంకటయ్య,నేనావత్ శంకర్, రమావత్ శ్రీను,విజయ్,వెంకటేశ్, సత్యం,రుప్లా,రమేష్,పరమేష్,హరికృష్ణ,శివ,నాని ,తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్-పుట్టపాక రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి:

మర్రిగూడ /గట్టుప్పల్: ప్రభాతవా

గ్తట్టుప్పల్ నుంచి పుట్టపాక గ్రామం వరకు ఉన్న రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, రెండు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో పంచాయతీరాజ్ నిధుల నుంచి రూ.1.39 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. గట్టుప్పల్-పుట్టపాక, తెరట్పల్లి-నామపురం, కొండాపురం-కొంపెల్లి రోడ్లను ఒకే ప్యాకేజీలో చేపట్టి శశాంక్ అనే కాంట్రాక్టర్కు పనులు అప్పగించారని పేర్కొన్నారు. అయితే గట్టుప్పల్-పుట్టపాక రోడ్డ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ రోడ్డును ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయే తప్ప, వాస్తవంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం




లేదన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం కోరారు.


# కమ్మగూడెం నాయకుడు ఇజ్రాయిల్ మృతి

మర్రిగూడ డిసెంబర్ 27 ప్రభాతవా

కమ్మగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఇజ్రాయిల్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వారి మృతి వార్త తెలుసుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు కమ్మగూడెం గ్రామానికి చేరుకొని వారి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాల



వేసి నివాళులు అర్పించి, ఇజ్రాయిల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



ఇజ్రాయిల్ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన కృషి మరువలేనిదని, వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు.




# నేడు పుల్లెంలలో మావోయిస్టు అగ్రనేత హన్మంతు అంతిమయాత్ర

చండూర్ రూరల్ 27డిసెంబర్,ప్రభాతవార్త:



మావోయిస్టు పార్టీ అగ్రనేత,కేంద్ర కమిటీ సభ్యుడు,తెలంగాణ మట్టి పరిమళం కలిగిన మునుగోడు గడ్డకు చెందిన పాక హన్మంతు ఎలియాస్ గణేష్ ఊకే ఒడిశా రాష్ట్రం కాందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందారు.గత నాలుగు దశాబ్దాలుగా అజ్ఞాత జీవితంలో కొనసాగిన పాక హన్మంతు మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.మునుగోడు నియోజకవర్గం నుంచి ఉద్యమ బాట పట్టిన ఆయన క్రమంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదగడం గమనార్హం.మృతి చెందిన సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఒడిశా కాందమాల్కు వెళ్లి ఆయన భౌతికకాయాన్ని స్వీకరించారు.భౌతికకాయాన్ని రేపు (ఆదివారం) ఉదయానికి ఆయన స్వస్థలం నల్లగొండ జిల్లా, చండూరు మండలం పుల్లెంల గ్రామానికి తీసుకురానున్నారు.ఆదివారం ఉదయం 11 గంటలకు పుల్లెంల గ్రామంలో అమరుడు పాక హన్మంతు అంతిమయాత్ర ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు,బంధువులు, అభిమానులు,వివిధ ప్రజాసంఘాల నాయకులు భారీసంఖ్యలో హాజరయ్యే అవకాశముంది.పాక హన్మంతు మృతి వార్తతో పుల్లెంల గ్రామంతో పాటు మునుగోడు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కాలనీలో వీధికుక్కల బెడద తొలగించిన నూతన పాలకులు



కొండమల్లేపల్లి, 27డిసెంబర్,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులోని హనుమాన్ నగర్ (పాతూరు) కాలనీలో కొంత కాలంగా వీధికుక్కలు పెద్ద సంఖ్యలో తిరగడంతో ప్రజలు,చిన్న పిల్లలు వాహనదారులు భయాంధోళన చెందుతున్నారు.ఈ క్రమంలో.నూతనంగా ఎన్నుకోబడిన కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి సహకారంతో 1వ వార్డ్ సభ్యుడు బూడిద మంజుల మల్లేష్ యాదవ్ ఆంధ్ర ప్రదేశ్ నుండి కుక్కలను పట్టేవారిని తీసుకొచ్చి శనివారం రోజున దాదాపు 30 నుండి 40 కుక్కలను పట్టించి,అక్కడినుంచి తరలించారు.కాలనీలోని ప్రజలకు ఎలాంటి అవసరంఉన్న అందుబాటులో ఉంటానని,కాలనీవాసులు సహకరించాలని సమస్యలు ఉంటే దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసానని తెలిపారు.

# ఇంద్రనగర్ కాలనీలో రోడ్ల పరిశీలన

మర్రిగూడ డిసెంబర్ 27 ప్రభాతవా

శ్రివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీ 1వ, 2వ, 8వ వార్డుల పరిధిలో ఉన్న రోడ్లను గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి పరిశీలించారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా దిది రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వెంటనే శిళి ఏఈ హరీష్ తో ఎస్టిమేట్లు సిద్ధం చేయించారు. వార్డు సభ్యులు పూల సతీష్ ముదిరాజ్, మేడిపల్లి వెంకటయ్య, బర్ల మంగమ్మ-శంకర్ యాదవ్, చిట్యాల రంగారెడ్డిలతో పాటు గ్రామస్తులు, పాల్గొన్నారు. పెరుమల్ల ఏసోపు ఇంటి నుంచి జంగిలి మల్లయ్య ఇంటి వరకు; జంగిలి మల్లయ్య ఇంటి నుంచి ఎలుగోటి ప్రతాప్ రెడ్డి ఇంటి వరకు; అబ్బనగోని మాసయ్య ఇంటి నుంచి తంగెళ్ల సైదులు ఇంటి వరకు; పల్లపు సత్తయ్య ఇంటి నుంచి తంగెళ్ల సైదులు ఇంటి వరకు; మద్ది చంద్రయ్య ఇంటి నుంచి మంగదొడ్డి యాదయ్య ఇంటి వరకు; మద్ది నరసింహ ఇంటి నుంచి లపంగి నరేష్ ఇంటి వరకు; బొడ్డుపల్లి సత్తయ్య ఇంటి నుంచి జిట్ట అంజయ్య ఇంటి వరకు; చర్చి గిరి నరసింహ ఇంటి నుంచి నందిపాటి రాములు ఇంటి వరకు. త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

# గ్రామల అభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 27** నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తో గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు శనివారం నాడు నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస పంక్షన్ హాల్ లో నిర్వహించిన "ఆత్మీయ సన్మాన సభ" కార్యక్రమంలో పాల్గొన్న., నాయకులుఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ :ప్రజలకు మనం సేవ చేస్తే తిరిగి అదే ప్రజల మనల్ని ఆశీర్వదిస్తారు అవకాశాలు అందరికీ రావు వచ్చిన వారు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించండి ప్రజలు మనల్ని ఆశీర్వదిస్తారు.. .గ్రామాల్లో ఎన్ని పనులు చేసినా ఎదో ఒక్క పని తక్కువనే ఉంటింది...!!వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాల మధ్యకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి., గెలిపించారు.. అందరికీ ధన్యవాదాలు.. కంటికి రెప్పాలగా ప్రతి ఒక్కరికి కాపాడుకుంట..రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్నంత కాలం బిఆర్ఎస్ అధికారంలోకి రాదు..గ్రామల ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం..డ్రెయినేజీ, సిసి రోడ్డు, ఇందిరమ్మ ఇండ్లలను నిర్మాణం చేపడుదాం..పార్టీకి నష్టం చేసిన వారిని ఉపేక్షించము..రానున్న యంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి..ఈ రాష్టంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం...నకిరేకల్ మున్సిపాలిటీ 20 వార్డులు, చిట్యాల 12 వార్డులు లో కాంగ్రెస్ జెండా ఎగరాలి..సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది నాయకులు ప్రజల మధ్యన ఉండాలి, ప్రజలు ఆశీర్వాదం ఇస్తారు.. ప్రభుత్వంకు పార్టీకి మంచి పేరు తెచ్చి, మీ మీ గ్రామ పంచాయతీ లను ఉత్తమ గ్రామా పంచాయతీ గా తీర్చిదిద్దాలి..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బోనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మారుమోగిన అయ్యప్ప నామస్మరణలు

### కన్నుల పండువగా అయ్యప్పస్వామి మండలపూజ





**కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త** ఓం శ్రీస్వామియే శరణం అయ్యప్ప... అనాథ రక్షకనే.. ఆపద్బాంధవనే.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప మాలధారణలు చేసిన శరణుఘోషలతో కట్టంగూర్ పట్టణ మంతా మారుమ్రోగింది. శనివారం మండలకేంద్రంలోని శ్రీసాయి మణికంఠ దేవాలయంలో 16వ మహా మండల పూజా మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున అయ్యప్ప మాలధారణలు, భక్తులు పాల్గొని స్వామివారిని తరించారు. ఆలయ పూజారి బ్రహ్మశ్రీ డాక్టర్ కొటారు సత్యనారాయణశర్మ, ఆలయ గురుస్వామి పూల గురుస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు గాదగోని వెంకన్నగౌడ్ గురుస్వామిల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం మహా గణపతిపూజ, ఉప ఆలయ మూర్తుల పూజ, అష్టాదశ కలశ పూజాభిషేకం, పంపాఆరట్టు నిర్వహించి అనంతరం అష్టోత్తర శత కలశాబి షేకం, నవాభిషేకాలు, పంచా మృతాభిషేకం, ఆర్చన మహానైవేద్యం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం అయ్యప్పలకు, భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం దీపారాధన, మహాపడిపూజ, హరిహరాసనం, అల్పాహారం కార్యక్రమాలను ఎంతో కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు. స్వామివారి ఆలయంలో ఉదయం నుండి రాత్రివరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మండలకేంద్రానికి చెందిన పిల్లలమర్రి ఉపేందర్ స్వామి ఆర్యన్ భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి పాటలు ఎంతో ఉత్సాహాన్ని అందజేశాయి. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయిన నరసింహ, తరాల బలరామ్, మాజీ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ లు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లా డుతూ ప్రతి ఒక్కరు అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలని, దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, నూతన సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో జెల్లా అంజమ్మ ముత్తి లింగయ్య దంపతులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుస్వామి దంపతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, శ్రీశివాంజనేయస్వామి ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి (బాబు గురుస్వామి), గురుస్వాములు వంగూరి లక్ష్మయ్య(పూలస్వామి), గుడిపాటి శివప్రసాద్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, పెద్దఎత్తున అయ్యప్పభక్తులు, అయ్యప్పస్వాములు పాల్గొని స్వామివారిని తరించారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

### కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్



**కట్టంగూర్,డిసెంబర్ 27, ప్రభాతవార్త,** కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ సూచించారు. ఈమెరకి శనివారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహానాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదని, జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారన్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.ఐ. హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదని, ఫామ్ హౌస్, క్లబ్స్, గేటెడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్.కె స్ట్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోను న్నారు. మండల పరిధిలో ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుం దన్నారు. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నామని ఎస్సై రవీందర్ వివరించారు. పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.




## ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు


చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి నకరికల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెళ్తుండగా చిట్యాల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిట్టా చిన్నస్వామి ఎంపీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, జిట్టా దుర్గేశ్, శ్రీకాంత్, పోకల ముత్యాలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ గురు గోబింద్ సింగ్ జీ జయంతి వేడుకలు

చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త



పట్టణంలోని స్థానిక గురుద్వార్ లో శిక్కుమత అంతిమ పదవ మత గురువుయైన గురు గోబింద్ సింగ్ జీ వారి 359వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గురువు తల్లీ మాతాజీ గుజర్ కౌర్, చిన్న కుమారులు భాయి జోరావర్ సింగ్, భాయి ఫతేహ్ సింగ్ ల వారి 320వ వర్ధంతి సందర్భంగా స్థానిక శిక్కులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురు ధర్మ ప్రచార పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బహదూర్ సింగ్ మాట్లాడుతూ ధర్మ రక్షణ కై సాగిన పోరాటంలో గురు గోబింద్ సింగ్ జీ పరివామంతా బలిదానం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత్ సింగ్, లఖ్వీందర్ సింగ్, ప్రేమ్ సింగ్, పరమేశ్వర్ సింగ్, కుల్ దీప్ సింగ్, అవతార్ సింగ్ తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 27** పశువులలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి ప్రభుత్వం అందజేసే నట్టల నివారణ మందులను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకొని గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని మండలంలోని కొండపాక గూడెం సర్పంచ్ దాసరి మల్లేష్ అన్నారు. శుక్రవారం గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో భీష్మాచారి, పశువైద్యాధికారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి



### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 27** నల్లగొండ జిల్లా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదు. జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతి క్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా, యస్పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు. ఫామ్ హౌస్, క్లబ్స్ మరియు గేటెడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశంగలదు.

### ట్రాఫిక్ నిబ్బంధనలు :

నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ,మిర్యాలగూడ దేవరకొండ,డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుంది. కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.

### స్పెషల్ పార్టీలు

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### పోలీస్ వారి సూచనలు :

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే మైనరు పై మరియు వాహనం. యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహానాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహానాలు సీజ్ చేయనున్నారు.. అధిక వేగంతో వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. మద్యం తాగి వాహానాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు.. : జిల్లా ప్రజలు పైన తెలియ జేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించ గలరని మా మనవి.

---

# నల్గొండ కలెక్టరేట్ ఎదుట 252 జీవో సవరణపై జర్నలిస్టుల ధర్నా




### జిల్లాలో రోడ్డు ఎక్కిన జర్నలిస్టులు

**నల్గొండ కలెక్టరేట్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జీవో నెంబర్ 252 సవరణకు డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట టియుడబ్ల్యూజే, యుటిఎఫ్ జర్నలిస్టు ఐక్య సంఘాల ఆధ్వర్యం లో శాంతియుత నిరసన చేపట్టారు. ప్రస్తుత జీవోలో ఉన్న అస్పష్టమైన నిబంధనలను జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా అక్రిడేషన్ కార్డు, మీడియా కార్డు అంటూ రెండు కార్డుల విధానంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. సాటిలైట్ కేబుల్, టీవీ ఛానల్ అక్రిడేషన్ లో జరుగుతున్న భారీ కోతలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నమని ఆరోపించారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపారు. చిన్న పత్రికలు, వెబ్సైట్లు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని స్పష్టం చేశారు. నిరసన అనంతరం జర్నలిస్టు నాయకులు కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఆందోళన దిగుతామని జర్నలిస్టు నాయకులు హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని ఐక్య సంఘాల వేదిక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఐక్యంగా పాల్గొన్నారు.

---

# నిషేధిత చైనా మాంజా (నైలాన్ దారం) అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవు



### నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి

నల్గొండ టౌన్ డిసెంబర్ 27, ప్రభాత వార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం మన ఆనవాయితీ. అయితే, కొంతమంది నిషేధిత చైనా మాంజా (సింథటిక్/నైలాన్ దారం) వినియోగిస్తుండటం వల్ల పక్షులు, మూగజీవాలు మరియు మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేస్తోందని నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ.. చైనా మాంజా వల్ల కలిగే అనర్థాలు: ప్రాణహాని: ఈ దారం గాజు పొడి మరియు ఇతర రసాయనాలతో తయారు చేయబడటం వల్ల అత్యంత పదునుగా ఉంటుందని, దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారుల గొంతు కోసుకుపోయి ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పక్షుల మరణాలు: ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని, రెక్కలు తెగిపోయి మరణిస్తున్నాయి. పర్యావరణ హాని: ఈ ప్లాస్టిక్/నైలాన్ దారం భూమిలో కరగదని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. కరెంట్ ప్రమాదాలు: ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ ప్రవాహం జరిగి షాక్ కొట్టే ప్రమాదం ఉందని,చట్టపరమైన చర్యలు: పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజా అమ్మకం, నిల్వ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు. ఎవరైనా వ్యాపారులు గుట్టుచప్పుడుగా చైనా మాంజా విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, భారీ జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుందని,పిల్లలు చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి. సంప్రదాయ కాటన్ దారాలను మాత్రమే వాడాలని, మీ పరిసరాల్లో ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలన్నారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డీఎస్పీ తెలిపారు.

---

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త,**

ప్రతి ఒక్కరు దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మండల కేంద్రంలోని శివాలయం ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి (బాబుస్వామి) అన్నారు. శనివారం శివాలయం లో అయ్యప్ప,శివ స్వాములకు నాలుగో వార్డ్ సభ్యులు ఏకుల సుజాత సైదులు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కట్టంగూర్ నూతన సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ దంపతులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అంతటి శ్రీను, మేడి విజయ్ కుమార్, నాగార్జున, సాయి, అయ్యప్ప శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

---




# వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి



### వందనపు ఆంజనేయులు

**చింతపల్లి డిశంబరు27 ప్రభాతవార్త:** మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహిస్తున్నట్టు చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఉచిత వైద్య శిబిరం నందు అనుభవజ్ఞులైన డాక్టర్లచే బిపి, షుగర్,టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతుందని తెలిపారు.చింతపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు..

# గ్రామ పాలక వర్గానికి ఘనంగా సన్మానం

**చింతపల్లి డిశంబరు 27 ప్రభాత వార్త :**



మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య ,వార్డు సభ్యులకు శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో ఈ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ,అందరూ కలిసిమెలిసి సహాయ సహకారాలు తో గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడపాలని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు, తంగేళ్ళ ముత్యాలు, షేక్ సైదా మస్తాన్, నడింపల్లి శ్రీహరి, మాజీ ఎంపీటీసీ గుణమోని కొండల్ యాదవ్, పగిళ్ల వెంకటేష్, భూతరాజు గణేష్, బొడ్డు ఈశ్వర్,భూతరాజు యాదయ్య, పగిళ్ల గోవర్ధన్,పగిళ్ల సాగర్, ఐతరాజు కిష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### – పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం




**చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు ఆయన శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజునుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరిటే మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు సంఘ బంధం ద్వారా చీరలు పంపిణీ చేస్తామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యురాలు ఏర్పుల మల్లేశ్వరి, వీబీకేలు శ్రీలత, ఎదుళ్ల లక్ష్మి, బుంగపట్ల తిమ్మయ్యతో పాటు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## చేనేత రుణాల పట్లప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

రామన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవా

చేనేత కార్మికుల పట్ల, చేనేత సహకార సంఘాల పట్ల, అలాగే చేనేత పరిశ్రమ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూపడం తగదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ పద్మశాలి తీవ్రంగా విమర్శించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత వ్యక్తిగత రుణాలు రూ.33 కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటికే సంవత్సరం దాటిందని గుర్తు చేశారు.అధికారులు డబ్బులు విడుదల చేశామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణ మాఫీ అమలుకాకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే చేనేత సహకార సంఘాలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమని,చేనేత సహకార సంఘాల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలకు సంబంధించిన సుమారు రూ.50 కోట్ల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి, సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావాలని, ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని విన్నవించినా పట్టించుకోకపోవడం తగదన్నారు.ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే, ముందు రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇతర రంగాల వారికి వేల కోట్ల రూపాయల రుణమాఫీలు చేస్తున్న ప్రభుత్వం, చేనేత పరిశ్రమకు ఉపాధి కల్పించే ఇలాంటి చిన్న రుణాలను మాఫీ చేయకపోవడం పద్మశాలి కమ్యూనిటీపై, చేనేత పరిశ్రమపై ప్రభుత్వానికి ఉన్న చిన్న చూపునే సూచిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## భువనగిరి వార్త

## గ్రామ అభివృద్ధియే లక్ష్యం

బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



:గ్రామంలో మౌలికవసతుల కల్పనతో పాటు గ్రామాన్ని అన్నిరంగంలో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.బీబీనగర్ పట్టణ కేంద్రంలోని రెండు, మూడు వార్డులలో నూతన సీసీ రోడ్డు పనులు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూవార్డాకాలంలో బురదమయంగా మారి నడవడానికి, వాహనదారులకు రాకపోకలు చాలా ఇబ్బందిగా ఉండేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఉప్పసర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్య లక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవిత మహిపాల్, సోమా శివ, నెల్లూట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, మాజీ ఉప్పసర్పంచ్ దస్తగిరి, మాజీ కోఆప్షన్ ఎండి అక్బర్, నర్సింహ, రొడ్డ శ్రీనివాస్, సామల వేణు ఎండ్ మొయిన్, తుమ్మల నర్సింహ రెడ్డి, పంజాల సదానంద్ గౌడ్, ఆకుల రఘు, యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, గోరికంటి మహేష్, కాసుల అజయ్, రెడ్డబోయిన మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అరిగె శ్రీధర్

బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:




మండలంలోని కొండమడుగు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా అరిగె శ్రీధర్ ముదిరాజ్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు వార్డు సభ్యులు పెంట బోయిన భాను శ్రీ వేణు, మంద భాస్కర్ బొడ్డు రజిత హరి శంకర్, కడెం వెంకటేష్, కడెం సంపూర్ణ కిరణ్ లు ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అరిగె శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ అందరితో కలిసిమెలిసి పనిచేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో గెలిపించి ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ కడెం పాండురంగం పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భాష బోయిన పెంటయ్య, మాజీ సింగిల్విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల అంజనేయులు గౌడ్, నాయకులు బండమీది జంగయ్య గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, చంద్ర గాని కొండల్ గౌడ్, రంగ గోపాల్ గౌడ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గాండ్ల రవి, చెరుకు భాస్కర్ గౌడ్, మంద పెంటయ్య, దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోహిన్, నరసింహారెడ్డి, భాలబోయిన బాల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## బీబీనగర్ కాంగ్రెస్ లో చేరికల జోష్...

### .రాయరావుపేట సర్పంచ్ బొర్ర రమేష్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక





బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల అనంతరం బీబీనగర్ మండలంలో కాంగ్రెస్ లో చేరికల జోష్ రోజురోజుకు పెరుగుతున్నది. తాజాగా మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన సర్పంచ్ బొర్ర రమేష్, ఉప సర్పంచ్ యర్కల శివ గౌడ్ వార్డ్ సభ్యులు, బీఆర్ఎస్, సిపిఎం, బిజెపి నాయకులు వంద మంది కార్యకర్తలతో శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానికల ఎన్నికల సందర్భంగా బొర్ర రమేష్ తనకు టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో గెలుపొందిన బొర్ర రమేష్ స్వతంత్ర అభ్యర్థిగా ఉండడం వల్ల గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించలేమన్న ఆలోచనతో తన పార్టీ వర్గాలతో చర్చించిన పిదప కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ప్రోత్సాహంతో అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చర్చల అనంతరం చివరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో తన సహచరులతో సహా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, కొమ్మిడి సుభాష్ రెడ్డి, ఎరుకల పాండురంగం గౌడ్ మన్నే బాలరాజ్, మెట్టు మోహన్ రెడ్డి, మన్నె రాజేశ్వర్, రాంగోళ్ల వంశీ, రంగుల సతీష్, నవీన్, ప్రకాష్, శంకరయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి: ఎమ్మెల్యే కుంభంరాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రాయరావుపేట సర్పంచ్ బొర్ర రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కి చెందినవారు అధికారంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో... భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో శనివారం రాయరావుపేట గ్రామం కి చెందిన సర్పంచ్ బుబొర్ర రమేష్, ఉపసర్పంచ్ ఎర్కల శివ గౌడ్, సిపిఎం నాయకులు గాడి శ్రీనివాస్, వార్డు సభ్యులు పడాల వేదన శ్రీహరి గౌడ్, బొర్ర సత్యలక్ష్మి వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తీగ బోయిన జంగమ్మ జంగయ్య, చీనాల రాజు, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, సీనియర్ తెలుగుదేశం గడ్డమీద కృష్ణ, గడ్డమీది సత్యనారాయణ, బీఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం, సిపిఎం, నాయకులు, కార్యకర్తలు చేరిన వారిలో ఉన్నారు.

## 252 జీవోను సవరించాలని కలెక్టర్ కు వినతి



భువనగిరి రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జారీచేసిన 252 జీవోను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని శనివారం ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షుడు గజ్జి నరేష్, కృపా నగర ఫణిందర్, ప్రధాన కార్యదర్శి దేశ్ పాండే నరసింహ, కోశాధికారి మొగిలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ సారి రక్తదానం చేసిన రాజు

సూర్యాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన జక్కలి నాగరాజు శనివారం 13వ సారి రక్తదానం చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం యాతవాకిల్ల గ్రామానికి చెందిన మాలోతు దివ్య డెలివరీ నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి లో చేరగా బి నెగిటివ్ రక్తం అవసరమని బంధువులు సమాచారం సోషల్ మీడియా లో పంపగా స్పందించి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న ఎవరైనా తన దృష్టికి రాగానే వెంటనే స్పందించి రక్త దానం చేస్తున్న నాగరాజు ను పలువురు అభినందించారు.

## లింగ బసవేశ్వర స్వామి ఆలయానికి ఎల్ఈడీ లైట్లు అందజేత

బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయానికి ఇదే గ్రామానికి చెందిన ఆల్వ మాధవి ప్రభాకర్ రెడ్డి కుమారులు ఆల్వ అజయ్ రెడ్డి, ఆల్వ వినయ్ రెడ్డిలు ఎల్ఈడి లైట్లు ఆలయ కమిటీ చైర్మన్ సందీగారి బస్వయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బస్వయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి రాజశేఖర్ శర్మ జరుపుల పుణ్యాసింగ్ ఆల్వ లిఖిత్ రెడ్డి మండీల ఒంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్

.నూతనకల్.. డిసెంబర్ 27 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ సర్పంచ్ అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య గ్రామస్తులకు ఇచ్చిన మాటను శనివారం నిలబెట్టుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు కట్టుకాలువను బాగు చేయిస్తామని మాట ఇవ్వడం జరిగిందని,ఆ మాట ప్రకారం జెసిపి,డోజర్ సహాయంతో తన స్వంత ఖర్చులతో కాలువలో గల చెట్లను,చెత్త చెదార పదార్థాలను తొలగించినట్లు వారు తెలిపారు.ఊరి మధ్యలో గల ఈ కాలువ చెట్లు,చెత్త,చెదార పదార్థాలతో నిండి ఉండడంతో ఈగలు,దోమల బెడద ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్నారనే విషయాన్ని గమనించి గెలిచిన వెంటనే ప్రమాణ స్వీకారం అనంతరం ఈ పనిని చేయించి మాట నిలబెట్టుకున్నట్లు వారు తెలిపారు.ఇచ్చిన మాట



ప్రకారం గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం,సామ సురేందర్ రెడ్డి,అనిత,నరేష్,తొట్ల లింగయ్య, గజ్జల కృష్ణారెడ్డి,బొజ్జ శ్రీను,బొజ్జ విజయ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్య నాయక్ తండా సర్పంచ్

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 27 (ప్రభాత వార్త)

తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యుడు మందుల సామ్యూల్ను సూర్య నాయక్ తండా గ్రామ సర్పంచ్ లోనావత్ కృష్ణ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్గా ఎన్నికైన కృష్ణ నాయక్ను ఎమ్మెల్యే అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే మందుల సామ్యూల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ అభిషేక్



రెడ్డి, పార్టీ నాయకులు లునవత్ రవీందర్ నాయక్, బానోత్ రవి నాయక్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, లునవత్ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు శుభవార్త.. సూర్యాపేట-జనగామ రూట్లో కొత్త నైట్ బస్సు

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 27 (ప్రభాత వార్త)




సూర్యాపేట-జనగామ రూట్లో ప్రయాణికులకు సూర్యాపేట ఆర్టీసీ డిపో శుభవార్త అందించింది. సూర్యాపేట డిపో నుంచి కొత్తగా ప్రారంభించిన ఈ బస్సు ప్రతిరోజూ రాత్రి 8.30 గంటలకు బయలుదేరి తిమ్మాపురం, అర్వపల్లి, నాగారం, ఫణిగిరి మీదుగా ప్రయాణించి రాత్రి 9.30 గంటలకు తిరుమలగిరికి చేరుకుంటుంది. అక్కడ నైట్ హాల్ట్ చేసిన అనంతరం ఉదయం 5.15 గంటలకు తిరిగి బయలుదేరి 5.40 గంటలకు అర్వపల్లికి, అక్కడి నుంచి 6.30 గంటలకు సూర్యాపేటకు చేరుకుంటుంది. రాత్రి వేళల్లో కొత్తగా ప్రారంభమైన ఈ బస్సును ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ సైదులు కోరారు.

## మచ్చ సైదులుకు ఘన నివాళి

మిర్యాలగూడ, డిసెంబర్ 27. ప్రభాతవార్త:.



మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో బారాస సర్పంచ్ అభ్యర్థిగా ఇటీవల పోటీ చేసిన మచ్చ సైదులు ఆకస్మిక మరణంతో శనివారం ఆయన మృతదేహానికి వెంటనే పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆస్పత్రి సూపరిడెంట్ ను కోరారు. మృతదేహానికి పలువురు ఘన నివాళి అర్పించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఓటమిపాలైన మృతుడు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తలకు బలమైన గాయమై హైదరాబాదు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి తు దిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు సోదరుడు నల్లమోతు సాంబశివరావు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంట జానపాటి శ్రీనివాస్, మోదాల వెంకన్న,బుర్రి శ్రీనివాస్ రెడ్డి, దోరేపల్లి వెంకన్న, కొండల్ తదితరులున్నారు

## న్యాయమైన పౌర సేవలు సకాలంలో అందించాలి

కమిషనర్ దేశాల భూపాల్


మిర్యాలగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ వ్యక్తి గత పనిపై శనివారం మిర్యాలగూడకు వచ్చారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కు చేరుకున్న ఆయనకు సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొదుమూరి దయాకర్ రావు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండీ కలీంలు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి అనంతరం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆర్ టీ ఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు న్యాయమైన పౌర సేవలు సకాలంలో అందించేలా ఆర్ టీ ఐ కార్యకర్తలు విస్తృత అవగహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ సేవల్లో నిజాయితీ జవాబుదారి పెంచాలని, బాధితులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ సల్మాన్, మిర్యాలగూడ మండల కార్యదర్శి పిన్నం యాదగిరి, అలగడప గ్రామశాఖ అధ్యక్షులు షేక్ ఆరిఫ్ పాషాలు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

మాడుగులపల్లి, డిసెంబర్ 27ప్రభాత వార్త



వీధి కుక్కల స్వైర విహారంతో,మాచన పల్లి గ్రామం లో పాఠశాలకు వెళ్లే పిల్లలు ,భయబ్రాంతులకు గురవుతన్నారని, గొర్రెలు, మేకలపై దాడులు చేసి గాయప రుస్తున్నాయని, గ్రామంలో ఎక్కడ చూసిన పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా,తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, వీలయినంత త్వరగా శూనకాల బెడదను తప్పించాలని, అధికారులను గ్రామ పెద్దలను, గ్రామస్థులు వేడుకున్నారు.




## అట పాటల విద్యతో వికాసం

మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత


మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో అట పాటల నడుమ అందిస్తున్న విద్యతో మానసిక వికాసం పెరుగుతుందని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. బాల్య సంరక్షణ విద్య కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ ప్రాముఖ్యతతో పాటు పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత గురించి చిన్నారులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో పాటు సంస్కృతిక ఆక్టివిటీల నడుమ అందిస్తున్న ప్రీ స్కూల్ విద్య వారి వికాసానికి ఉపకరిస్తుంది అన్నారు. చిన్నారులు వారి తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లీలాకుమారి, కో ఆర్డినేటర్ కవిత, టీచర్ రాణి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ చేసిన సర్పంచ్

మాడుగులపల్లి, డిసెంబర్ 27ప్రభాతవార్త



మండలంలోని కన్నెకల్ గ్రామా నూతన సర్పంచ్ సంద్రాల నాగరాజు యాదవ్, గ్రామంలోని, పల్లె దావఖానా, ఆయుష్ కేంద్రాన్ని సందర్శించి, ప్రభుత్వం నుంచి అందుతున్న మందులు, రోజు వారి రోగుల వివరాలు, రిజస్టర్లు,అక్కడి సౌకర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయుష్ వైద్యురాలు చందన, పీహెచ్ సబ్ సెంటర్ డాక్టర్ జోసెఫ్ లు శాలువాతో మర్యాద పూర్వకంగా సన్మానించారు. వారి వెంట గ్రామ వార్డు సభ్యులు, ఆయుష్ విభాగం సిబ్బంది గ్రామస్తులున్నారు.

## ఆదర్శ సర్పంచ్ నల్లు శేఖర్ రెడ్డి తుదిశ్వాస

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 27 (ప్రభాత వార్త)



కాసర్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ నల్లు శేఖర్ రెడ్డి (76) శనివారం ఉదయం పరమపదించారు. ఆయన మృతి వార్త గ్రామ ప్రజలను తీవ్రంగా విషాదంలో ముంచింది. కాసర్లపహాడ్లో జన్మించిన నల్లు శేఖర్ రెడ్డి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కాసర్లపహాడ్ గ్రామానికి 2వ, 4వ సర్పంచ్గా పనిచేసి గ్రామాభివృద్ధిలో విశేష సేవలందించారు. ఆయన హయాంలో గ్రామానికి విద్యుత్ సరఫరా, రోడ్డు, మురికి కాలువలు, మంచినీటి బావులు, ఆర్టీసీ బస్సు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన, కట్నం లేని వివాహాలు, కుల వివక్ష లేకుండా సహపంక్తి భోజనాలు వంటి ఆదర్శ కార్యక్రమాలు నిర్వహించారు. మరణానంతరం తన దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దానం చేయడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతిపై పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

## నేత్రపర్వంగా నవనీత హారతి, ఉంజల్ సేవ

**తిరుపతిలో పోలి ఉండేవిధంగా అలంకరణ, సేవా కార్యక్రమాలు**

**నేరేడుచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నవనీత హారతి, ఉంజల్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయంలోని శ్రీ కోదండ రాముడిని తిరుపతిలో వెంకటేశ్వర స్వామిని పోలి ఉండే విధంగా అలంకరించడంతో భక్తులని ఆకట్టుకొని పరవశించిపోయారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ, నరసింహాల ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ ప్రత్యేక అభిషేకాలు తిరుప్పావై 12 పాశురాన్ని పఠించారు, భక్తులు సమర్పించిన వెన్నతో వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా నవనీత హారతి ఇచ్చారు, అనంతరం ఆలయ ముఖ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉయ్యాలపై అత్యంత భక్తిశ్రద్ధలతో ఉంజల్ సేవ నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమాలకు మహిళా భక్తులు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరవడంతో ఆలయం భక్తుల తో కిక్కిరిసిపోయింది, ఆలయం గోవింద నామస్మరణలతో, శ్రీరామ నామ జపాలతో మార్మోగింది, భక్తులకు వెన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, చిత్తనూరి సత్యనారాయణ, రాచకొండ అంజయ్య, కొప్పు లక్ష్మీనారాయణ, పోలిశెట్టి శ్రీనివాస్, సైదాచారి, చీదల్ల అనిల్, నక్కలజగన్మోహన్, మాశెట్టి మోహన్, కృష్ణారెడ్డి, కొక్కండ్ల వెంకటేశ్వర్లు, ముక్కపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు



హుజూర్ నగర్ వార్త

## బాల్య సంరక్షణ విద్య ప్రదర్శన

**నేరేడుచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం బాల్య సంరక్షణ విద్యాప్రదర్శనను నిర్వహించారు, నెలరోజులు పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో నేర్చుకున్న విద్యను తల్లి దండ్రుల ముందు ప్రదర్శించారు, పిల్లలలో మేధాశక్తి పెంపొందించ కపోవడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆర్ సంధ్య, వర్కర్ ఎన్. రత్నమ్మ, తల్లిదండ్రులు గర్భవతులు పాల్గొన్నారు

## రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలి

**గరిడేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**



ఆదివారం నుంచి రెండు రోజులపాటు జనగామలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని మండల విద్యాధికారి పానుగోతు చైతు నాయక్ కోరారు. విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను గరిడేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష్యంగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత టీఎస్ యుటిఎఫ్ కు ఉందన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జనగామలో నిర్వహిస్తున్న రెండు రోజుల రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరామాపురంలో 4లక్షలతో కంగన్ హల్క లైన్ వాటర్ ప్రారంభం

**మేళ్ళచెరువుడిసెంబర్27 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటరామాపురం గ్రామములో శనివారం గ్రామ ప్రజలందరి ఆరోగ్యము కోసం 4లక్షల రూపాయల ఖర్చుతో ప్రత్యేక శుద్ధిచేసిన మంచినీరు కంగన్ హల్క లైన్ వాటర్ స్కీమ్ కార్యక్రమాన్ని తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ బేత రామిరెడ్డి, మేళ్ళచెరువు సర్పంచ్ బచ్చు పద్మావతి శీనివాసరెడ్డి, బేత ప్రతాపరెడ్డి, కుక్కల కనకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, కాకునూరు భాస్కరరెడ్డి, శెట్టి రామచంద్ర రావు, ఇరిగెల రామక్రిష్ణారెడ్డి, వడ్రా వెంకటరెడ్డి, నాగేళ్ళ సత్యనారాయణ రెడ్డి, బోగాల మోహనరెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ షేక్ కరీంసాహెబ్, మట్రెడ్డి క్రిష్ణారెడ్డి, శ్రావణకుమార్, శ్రీనివాస్ తోపాటు గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఆలయాల ముఖ ద్వారాల నిర్మాణానికి చలసాని రాజీవ్ విరాళం

**నేరేడుచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ విజయ దుర్గ ఆలయాల ముఖద్వారాల నిర్మాణానికి ఆడ్రాయిట్ సొల్యూషన్స్ అధినేత చలసాని రాజీవ్ శనివారం 6 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, శ్రీ కోదండ రామాలయం చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, ఏపీడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు, నూకల సందీప్ రెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, పొనుగోటి జంగారావు, కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, కే సూరిబాబు, ఇనపాల పిచ్చిరెడ్డి, ఉప్పల కృపాకర్, వినోద్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

## వెలిదండలో రైతు సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలి



**గరిడేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** వెలిదండ గ్రామంలో నూతన రైతు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చిన్నగాని సాంబయ్య డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వెలిదండ గ్రామం రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉందని దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెలిదండ గ్రామం తో పాటు శివారు గ్రామాల్లో రైతుల సంఖ్య ఎక్కువగా ఉందని, సాగు భూమి విస్తీర్ణం కూడా అధికంగా ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని వెలిదండ గ్రామంలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. సంఘంలో రుణాలు,, విత్తనాలు తదితర సేవలు సకాలంలో అందగా ప్రస్తుతం రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వెలిదండలో ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేస్తే రైతులకు సులభంగా సేవలు అందుతాయని తెలిపారు. అంతేకాక సంఘం పరిధిలో వ్యవసాయ అభివృద్ధి కూడా వేగవంతమవుతుందని అన్నారు. గ్రామ రైతులకు దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే నూతన సొసైటీ మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చనగాని వెంకన్న, బెల్లంకొండ మోహన రంగా, కందుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామ పరాయణములు

**మేళ్ళచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ 12వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, కుంకుమా ర్చనలు, హారతులు, ద్రైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 12వ పాశురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట రాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివ విష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భామకిరణ్ శర్మ సల్లాప చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భటర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన అధికారి



**గరిడేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి లో 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా ఈఎంఈ శివరాం శనివారం తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన మందులను ఆయన పరిశీలించారు. 108 వాహనంలో ప్రమాదానికి గురైన వ్యక్తులకు అప్పటికప్పుడు ప్రాథమిక వైద్యాన్ని అందించేందుకు అవసరమైన అన్ని మందులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక చికిత్సకి అవసరమైన మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని వాటిని ఎప్పటికప్పుడు గమనించి అవసరమైన ప్రధానమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు సూచించారు. వాహనాన్ని పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 108 పైలెట్ రవిబాబు ఈఎంటి సరిత పాల్గొన్నారు.

## మహా సిమెంట్ ఆధ్వర్యంలో 29న ఉచిత పశువైద్య శిభిరం

**మేళ్ళచెరువ డిసెంబర్27 ప్రభాతవార్త:**

మండలంల కేంద్రమైన మేళ్ళచెరువులో గల పశువైద్యశాలలో 29వ తేదీ సోమవారం ఉచిత మెఘా పశువైద్యశిభిరం నిర్వహిస్తున్నామని మైహోం ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ యూనిట్హెడ్ నందనముడి శ్రీనివాస రావు తెలిపారు. పశువులకు, గొర్రెలకు, మేకలకు, పెంపుడు కుక్కలకు ఉచిత వైద్యము, ఉచిత మందులు, ఉచిత వ్యాక్సిన్ అందజేస్తామని ఈ కార్యక్రమాలను రైతులు పశువుల, గొర్రెల, మేకల, పెంపకందార్లు ఉపయోగించుకోవాలని కోరారు.

# అఖండ నామ సంకీర్తనలో పాల్గొన్న రాజపేట భక్త బృందం..

.రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రానికి చెందిన హరే రామ నామ జప భక్త బృందం రాజాపేట శాఖ వారు శనివారం అఖండ నామ కార్యక్రమం లో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం భావనంద పురం లో కొనసాగుతున్న శతకోటి హరేరామ జప యజ్ఞం అఖండ హరే రామ సప్తాహం కార్యక్రమం లో తాముకూడా భాగస్వాముల్నమ టూ అధిక సంఖ్య లో పాల్గొన్నారు. శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివెదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ పుణ్య దంపతులు కార్యక్రంలో పాల్గొన్నారు. ఆశ్రమం లో మొదటగా భజన చేస్తూ ఆలయ ప్రదక్షిణ చేశారు.



ఆలయ దర్శనం చేసుకున్నారు. నాద మంటపంలో ఏక నామ సకీర్తన చేశారు. అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది. హరే రామ నామ జపంతో సకల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులు, నంగునూరు జగదాంబ, బీర్రు భాగ్యలక్ష్మి, పెంట రజిత, భోగ లత, నాల్ల పద్మ, పుష్ప, పరమేశ్వరి, చామకూర అరుణ, రత్న, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో ప్రత్యేక భాగస్వామ్యం పొందిన రాజాపేట శాఖ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. రాజాపేట శాఖ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. రాజాపేట లో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఇలానే కొనసాగించాలని వారు ఆశించారు.

# రచ్చ యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త

:ఇటీవల మృతి చెందిన యాదగిరిగుట్టకు చెందిన ప్రముఖ రచయిత, గ్రామీణ అనుభవ వైద్యుడు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నేత డాక్టర్ రచ్చ యాదగిరి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ రచ్చ యాదగిరి గ్రామీణ వైద్యుడిగా అనేక సంవత్సరాలు యాదగిరిగుట్టతో పాటు వందలాది గ్రామాల ప్రజలకు విశేష సేవలు అందించారు అన్ని అన్నారు, చాలా తక్కువ ఖర్చుతో అద్భుతమైన వైద్య సేవలు అందించిన ఘనత డాక్టర్ రచ్చ యాదగిరి కి దక్కుతుందని, ఆయన వైద్య సేవల వల్ల అనేకమంది అనేక రోగాల నుండి విముక్తి పొందడమే కాకుండా అనేక రకాలుగా



లాభపడ్డారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా వారు కవి,రచయితగా అనేక పుస్తకాలు రాశారని సాహిత్య సేవలో ఆయన తరించారని అద్భుతమైన రచనల ద్వారా సమాజానికి ఎంతో మేలు జరిగిందని తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని స్మరిస్తూ ఆయన పెద్ద ఎత్తున రాసిన కవితలు పద్యాలు ఎంతో అలరించాయని,దీంతో పాటుగా ఆయన హిందూ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మం కోసం అనేక రకాలుగా పోరాడారని, సమాజంలో హిందూ ధర్మాన్ని పెంపొందించేలా ఆయన చేసిన కృషి అంతా ఇంత కాదని వారు తెలిపారు.విశ్వహిందూ పరిషత్తో పాటు అనేక హిందూ సంస్థల ద్వారా,రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి అంత ఇంతా కాదని అన్నారు.ఈ సందర్భంగా వారు రచ్చ యాదగిరి సతీమణి, కుమారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ధైర్యంగా ఉండాలని రచ్చ యాదగిరి మరణించిన ఆయన మన మధ్య ఉంటారని, ఆయన ప్రజలందరి గుండెల్లో ఉన్నారని ఆమె భరోసా ఇచ్చారు. ఆమె వెంట యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, అంకం నరసింహా , బబ్బూరి వెంకటేష్ , బుడిగె సత్తయ్య, కంసాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదిగి ప్రజాసేవలో ముందుండాలి

ఆలేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదిగి ప్రజాసేవలో ముందుండినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అందుకోసం రాజకీయ చైతన్యం అత్యంత అవసరమని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గస్థాయిలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన ముదిరాజ్ సర్పం చుల సన్మాన కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలు పుల హరినాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.



డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో నూతన ముది రాజ్ భవనం ఏర్పాటు చేసుకున్నామని తెలి పారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తానని, హైదరాబాద్ లోని తన కార్యాలయం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలు ఐక్యతతో పనిచేసి ఎక్కువ స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సమావే శంలో పెంట నరసింహ, సాదు విజ య్, కొలు పుల కమలాకర్, పాశం సంజయ్ బాబు, పల్లెపా టి బాలయ్య, పండుగ బాలు, జొ రక ఎల్లేష్, చింతకాయల దినేష్, గడ్డం సిద్ధులు, బెదర పోయిన శంకరయ్య, నతి రమేష్, పిట్టల అశోక్, సర్పంచ్ లు బెదరబోయిన యాకమ్మ, వెంకటేష్, వడ్ల శోభన్ బాబు, అన్ని మండలాల సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై చిత్తశుద్ధి లేని ఎమ్మెల్యే

ఆలేరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్తశుద్ధితో వ్యవహరిం చడం లేదని అఖిలపక్ష కమిటీ సభ్యులు తీవ్రంగా విమర్శించారు. శనివారం పట్టణంలో అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. గత రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టోలో అధికారంలోకి వచ్చిన 100 రోజు ల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా అసెంబ్లీ సాక్షిగా త్వరలో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని



ప్రకటించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడకపో వడం శోచనీయమని అన్నారు.ఇంతకుముందు టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడా అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తామని ప్రకటించినప్పటికీ, అది అమలుకాలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వైఖరి కూడా ఆలేరు ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఆరోపించారు.ఈ నెల 29న జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి అధికారిక ప్రకటన చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి చేయాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి దశలవారీగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అఖిలపక్ష కమిటీ హెచ్చరించింది. ఈ సమావేశంలో అ ఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం, కొత్వనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి రమేష్, కామెడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, కామతి అశోక్, ఎండి పాషా, ఎలగందుల కుమారస్వామి, మంచన మల్లేశం, గుండు మధుసూదన్, సీపీఐ మధు, బీజేపీ పార్టీకి చెందిన వడ్డేమాన్ నరేందర్, కంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట




## కేసు నమోదు

రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవా

ఫ్రిషరీస్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ అసోసియేషన్ సభ్యురాలు రాజపేట గ్రామానికి చెందిన గౌటె ధనమ్మ శుక్రవారం పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 25 న, సాయంత్రం రాజపేట గ్రామంలో చేపలు విక్రయిస్తున్న సమయంలో పుట్టగూడెం గ్రామానికి చెందిన ముడావత్ మాంచా టాటా ఏస్ వాహనం లో వచ్చి చేపల ధర అడిగి మద్యం మత్తులో ఉన్న అతను అకారణంగా గొడవకు దిగడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించి, చేతులతో కొట్టగా ధనమ్మ కుమారుడు భరత్ కుమార్ మధ్యవర్తిత్వం చేయగా, నిందితుడు కత్తిని చూపిస్తూ ఫిర్యాదిదారిని, ఆమె కుమారుడిని చంపేస్తానని బెదిరించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## టాస్కా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త :



టాస్కా( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో రాజాపేట గ్రామ పంచాయతీ కి నూతనంగా ఎన్నికయినా సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి ల చేతుల మీదుగా శనివారం టాస్కా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అంతకుముందు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బల్ల దామోదర్, ప్రధాన కార్యదర్శి బీర్రు సుదర్శన్, సభ్యులు బూరుగు మహేందర్ రెడ్డి, కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య తీర్చాలని వినతి



రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవా

డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నదని వెంటనే తీర్చాలని కోరుతూ గ్రామస్తులు సామల రమేష్ శనివారం వినతి పత్రం అందజేశారు. రాజాపేట మండలం చల్లూరులో డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు సమస్య, పారిశుద్ధ్య సమస్య ఉన్నదని సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.గ్రామ సర్పంచి బీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాక ర్,గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, వార్డు మెంబర్లకు రాతపూర్వకంగా వినతి పత్రం అందచేశారు.

## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించాలి

తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించాలని సర్పంచ్ దొనికేన రేణుక వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపలాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చాడ కరుణాకర్ రెడ్డి, పురుమాని స్వప్న సంపత్, నరేశ్ యాదవ్ ,నల్ల సుగుణ పోచయ్య, పిడుగు కరుణాకర్, గొల్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు దొనికేన నాగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణ రెడ్డి, సముద్రాల వెంకటేష్, జలుతూరి లక్ష్మణ్, పశు వైద్య సిబ్బంది రాఘవేంద్ర శంషాద్దీన్,,బాలేష్, ప్రవీణ్ పాల్గొన్నారు

## వెంకేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక

**నూతనకల్.. డిసెంబర్ 27 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని వెంకేపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా పాల్వాయి రవీందర్ ను గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎన్నుకున్నట్లు తెలిపారు . గ్రామ ఉపాధ్యక్షుడిగా చూడి విజయ రెడ్డి కార్యదర్శిగా సైరెడ్డి ఆది రెడ్డి కోశాధికారి ఎనగందుల యాదగిరి సహాయ కార్యదర్శి తీపి రెడ్డి లింగారెడ్డి ల తో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు తమ ఎన్నికకు సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులకు మందుల సామేల్ డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య మండల పార్టీ అధ్యక్షులకు నాగం సుధాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా



ఐకమత్యంతో పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట అర్జున్ రెడ్డి సైరెడ్డి వీరారెడ్డి పాల్వాయి సూరయ్య మాజీ సర్పంచ్ బత్తుల యాదగిరి సై రెడ్డి మధుసూదన్ రెడ్డి ఎలిపెద్ది రవీందర్ రెడ్డి మాసిరెడ్డి రాంరెడ్డి ఎలిపెద్ది పాపిరెడ్డి కుంట వెంకట్ రెడ్డి తీపి రెడ్డి ఆది రెడ్డి తొనకునూరి వెంకన్న మాతంగి గోవర్ధన్ పాల్వాయి శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సమ భావన సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**నూతనకల్.. డిసెంబర్ 27 ప్రభాతవార్త.**

.సమ భావన సంఘాల బలోపేతానికి వివోఏలు కృషి చేయాలని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కోరారు.శనివారం నూతనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్వరం మల్లికార్జున్ ను వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం



అధ్యక్షులు గోపగాని సరిత,కోన లావణ్య,ఆభేద,వివోఏలు కందుకూరి భాగ్యలక్షి ్మ,కాసర్ల అనిల్,కళ్లెం సునీత, గ్రామపంచాయతీ సిబ్బంది శంబయ్య,మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## రైతుల చూపు.. మొక్కజొన్న వైపు



**.మోతె, డిసెంబర్ 28 ప్రభాత వార్త.**

.మోతె మండలంలో వివిధ గ్రామాల రైతులు మొక్కజొన్న సాగుపై దృష్టిసారిస్తున్నారు. ఈ ఏడాది రైతులు ప్రధానంగా సాగు చేసిన వరి, పత్తి పంటలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వకపోవడంతో మక్క పంటపై ఆసక్తి చూపుతున్నారు.ఖరీఫ్‌లో సాగుచేసిన వరి, మిర్చి, పత్తి పంటలకు అనుకున్న స్థాయిలో దిగుబడులు రాకపోవడం, పంటలు చేతికొచ్చే సమయంలో కురిసిన భారీ వర్షాల కారణంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతినడం జరిగింది. ముఖ్యంగా తడిసిన పత్తికి సరైన ధరలు లభించకపోవడంతో పెట్టుబడులు, తీసుకున్న అప్పులు కూడా తీరని పరిస్థితి నెలకొంది. ఫలితంగా రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇలా నష్టాన్ని కొంతమేరైనా తగ్గించుకునేందుకు రైతులు మొక్కజొన్న పంటను ఎంచుకుంటున్నారు. మూడు నెలల్లోనే పంట కోతకు రావడం, మార్కెట్లో మొక్కజొన్నకు మంచి ధర ఉండటం వంటి అంశాలు రైతులను ఈ పంట వైపు ఆకర్షిస్తున్నాయి.మండలంలో యాసంగి సీజన్‌కు సుమారు నాలుగు వేల ఎకరాలకుపైగా మొక్కజొన్నతో పాటు అపరాల పంటలను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం, మామిళ్లగూడెం, రావిపహాడ్, హుస్సేన్‌బాద్, కరక్కాయలగూడెం తదితర గ్రామాల్లో పత్తి పైరును తొలగించి దాని స్థానంలో పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తున్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**.. నూతనకల్.. డిసెంబర్ 27 ప్రభాతవార్త.**



.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నట్టల నివారణ కార్యక్రమాన్ని గొర్రెలు మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నట్టల నివారణ మందు తాగించడం వలన జీవాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.1145 జీవాలకు నట్టల నివారణ మందులను వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయ కుమారి,సాయి,గోపాల్ రెడ్డి, గోపాలమిత్ర సైదులు తదితరులు ఉన్నారు.

## సేవా కార్యక్రమాలకు ఏలూరి పార్వతి అమ్మ ఫౌండేషన్

**మోతె డిసెంబర్ 28 ప్రభాత వార్త..**



గ్రామంలో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే లక్ష ్యంతో ఏలూరి పార్వతి అమ్మ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మండలం లోని సర్వారం గ్రామంలో, ఆయన సతీమణి కీర్తిశేషులు ఏలూరి పార్వతి జ్ఞాపకార్థం ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తన సతీమణి ఆశయాలను కొనసాగిస్తూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మూడ్ నాగేష్ ను గెలిపిస్తే స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతామని ఇచ్చిన హామీ మేరకు కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన యువకుడు కీర్తిశేషులు గోదుల లింగమల్లు అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5,000 నగదుతో పాటు 25 కేజీల బియ్యంను సర్పంచ్ మూడ్ నాగేష్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచ్ పల్స్ మల్సూర్, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, గ్రామ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు చరమర్ల శ్రీధర్, తూమ్ వెంకటేశ్వరరావు, ఒరోజు వెంకటాచారి, ఒరోజు మధు, గోధుల శ్రీనివాస్, నిమ్మరబోయిన శ్రీనివాస్, గోదల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ను కలిసిన సర్పంచ్ చిరంజీవి



**తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవా**మ్తండలంలోని రాఘవ పురం గ్రామానికి చెందిన నూతన యువ సర్పంచ్ ధరావత్ చిరంజీవి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ చిరంజీవి రాఘవపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి గ్రామాన్ని అభివృద్ధి తనవంతుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సర్పంచ్ చిరంజీవి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో.

**తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు కొమ్ము సురేష్ మృతి చెందాడు. దీంతో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన పై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు మృతుడి బంధువులు, గ్రామస్థులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ముందు సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు రాస్తారోకో విరమించేది లేదంటూ పట్టుబట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న నాగారం సీఐ నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా..ఆందోళనకారులు వినకపోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాస్తారోకో కారణంగా కొంతసేపు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారుపరిస్థితి పై పోలీసుల నిఘాపరిస్థితి మరింత ఉద్రిక్తం కాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని, కేసును నిష్పక్షపాతంగా విచారిస్తామని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో తిరుమలగిరి మండలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా.. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలనే డిమాండ్ మరింత ఉధృతంగా మారింది. మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని సీఐ ఎస్ఐ చెప్పడంతో ఆందోళనకాలను ఆందోళనను విరమించారు ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసిన జైనపల్లి పాలకవర్గం

**బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

మండలంలోని జైనపల్లి గ్రామ సర్పంచ్ నక్కిర్తి హేమలత గణేష్ ముదిరాజ్ తన పాలకవర్గంతో కలిసి శనివారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నూతన పాలకవర్గాన్ని సర్పంచ్ నక్కిర్తి హేమలత గణేష్ ముదిరాజ్, ఉప సర్పంచ్ మురిగాడి చంద్రమోళి గౌడ్, వార్డు సభ్యులు దొడ్డి రజిత రమేష్, నక్కిర్తి రాధికా రమేష్, మోతే కుమార్, సల్ల అనురాధ లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు తంతరపల్లి అంజయ్య గౌడ్, మురిగాడి బాల మల్లేష్, తమ్మిగంటి బాల పోచయ్య, కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి సోమ్ శ్రీనివాస్, ఎరుకల గణేష్ తదితరులు ఉన్నారు.

## మతాలు వేరైనా ధర్మ సిద్ధాంతం ఒకటే



**భువనగిరి రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

:త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు.దైవ గ్రంధాలు మూడు రకాలు మొదటి గ్రంథం భగవద్గీత,ద్వితీయ గ్రంథం బైబిల్, అంతిమ గ్రంథం ఖురాన్, అను సర్వమతములు త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి మూడు మతముల గ్రంథముల కు వివరణ వ్రాసి అన్నింటి లో సారాంశం ఒకటేనని తెలియజేశారు. ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా ప్రతి మతం లో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాల్లో చెప్పబడిన ధర్మం ఒకటేనని, ఏసు క్రీస్తు ఒక గొప్ప యోగి అని భగవద్గీత లోని కర్మయోగ విధానాన్నే తన సువార్త వాక్యాలలో తెలియజేశాడని అన్నారు.మత మార్పిడి వలన దైవ సంబంధ పాపం వస్తుందని, కేవలం జ్ఞానం ను పంచమని ఏసు తెలియజేసాడని అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి అన్నారు.మొత్తానికి భగవద్గీత అయినా బైబిల్ అయినా ఆత్మ జ్ఞానం ను మాత్రమే తెలుపుతాయని, మతాలు వేరైనా ధర్మం ఒకటేనని అన్ని గ్రంథాలు చదువుతూ మనుషులలో దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, చేర్యాల, తొర్రూరు కమిటీ ల సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిని ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే తిరుమలగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

తిరుమలగిరిని మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణుల సన్నద్ధం కావాలన్నారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో ఎన్నికల్లో పనిచేయాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మునిసిపాలిటి అబివృద్ధికోసం 15కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈనిధులతో మునిసిపాలిటి పరిధిలో సమస్యలను పరిశీలించి పనులు చేస్తామని ఆయన చెప్పారు ఇప్పటికే డిపీఆర్ కూడా పూర్తి అయ్యిందని, త్వరలోనే పనులు ప్రారంబిసా !!మన్నారు. మున్సిపాలిటీలోని అవసరం ఉన్న చోట్ల సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు మాలిపురం ఎక్స్ రోడ్డు నుండి మాలిపురం చెరువు వరకు డబల్ రోడ్డు త్వరలోనే శంకుస్థాపన చేసుకుంటామన్నారు. మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్లు లిస్టు ఫైనల్ చేసి, అదికారులకు పంపనున్నామని, పిడి కలెక్టర్ ఆమోదం రాగానే ఇళ్లకు ముగ్గుపోసే కార్యక్రమం చేపడుతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికి ఈ



విషయాలు తెలియజేయాలని ఆయన చెప్పారు ప్రభుత్వం చేసిన అభివృదిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్నికల్లో మునిసిపాలిటి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్. జుమ్మిలాల్, సంకెపల్లి కొండల్రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, మూల అశోక్ రెడ్డి పేరాల వీరేష్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను. వంగాల దానయ్య. శాగంటి అనసూయరాములు, గిలకత్తుల ప్రియలత, సరిత, జితేందర్ అంబెడ్కర్, భాస్కర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అందరికీ పదవులు వస్తాయి

**అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ జిల్లా కమిటీ కూర్పు.పిసిసి పరిశీలకులు బిజ్జి శత్రు రావు, మానాల మోహన్ రెడ్డి.**

**సూర్యాపేట, డిసెంబర్27, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు,మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు. అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యఎ ాదాలు,తెలుపుతామన్నారు.నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి,చేస్తామన్నారు.గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాం గిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని,ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు. నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి




ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20!! పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు.లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు. పదేండ్లలో జరిగిన అవినీతిలో జగదీష్ రెడ్డికి కూడా భాగం ఉందని సామాన్య వ్యక్తిగా ఉన్న జగదీష్ రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను,పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు.




## వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం

**మోతె డిసెంబర్ 28 ప్రభాత వార్త.**



.మోతె మండల పరిధిలోని కరక్కాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు వార్డ్ మెంబర్లు శనివారం శనివారం గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం అనంతరం వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం నుండి గాడి శ్రీనివాస్ బహిష్కరణ

**బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి నందుకు మండల పార్టీ కార్యదర్శి గాడి శ్రీనివాస్ ను సిపిఎం పార్టీ నుండి బహిష్కరిస్తునట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈరోజు నుండి బహిష్కరణకు గురైన గాడి శ్రీనివాస్ కు పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాయరావుపేట సర్పంచ్ గా పోటీ చేసి కొద్ది రోజులు ప్రచారంలో ఉండి ఇతర పార్టీ నుండి పోటీ చేసిన సర్పంచి అభ్యర్థి యొక్క ప్రలోభాలకు లొంగి మద్దతు పలికి పార్టీకి తెలియకుండా పోటీలో ఉండి కూడా ఇతర సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయాలని పార్టీని, ప్రజలను మోసం చేశాడని అన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లో ప్రతి సభ్యుడు పార్టీ నిబంధనలకు లోబడి పనిచేయాలని, పార్టీ పద్ధతులను ఎవరు అతిక్రమించినా పార్టీ క్రమశిక్షణా చర్యకు గురవుతారని జహంగీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్ర రెడ్డి ఉన్నారు.

## రోగాల బారి నుండి జీవాలను రక్షించుకోవాలి

**సర్పంచి రమణమ్మ ఎల్లయ్య యాదవ్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 27. ప్రభాతవార్త:.**



వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పశుసంపదలో భాగమైన జీవాలను రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టి వాటిని రక్షించుకోవాలని కాల్వపల్లి సర్పంచి జక్కల రమణమ్మ ఎల్లయ్యయాదవ్ అన్నారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జీవాల నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవాలకు సీజనల్గా వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తుగా పశుసంవర్ధక శాఖ వారు రైతులకు అవగాహన కల్పించి నట్టల నివారణ మందులు తాపించాలన్నారు. అనంతరం తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ జీవాలకు సోకే వ్యాధులను ప్రధానమైన పరాన్న జీవుల నశింపజేయడం, జీవాలను బలవంతంగా తయారు చేసి మాంస ఉత్పత్తికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది శ్రీకాంత్ యాదవ, సంఘ సభ్యులు దొండా సోమనాదం, దొండ రవి, చె న్నబోయిన వీరయ్య, జెట్టి లింగయ్య, దొండ రామరాజు యాదవ్, ఉప సర్పంచ్ గోవిందు చిట్టెమ్మ, రవీందర్, సైదయ్య, వెంకటమ్మ, మేకలరాజు తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

నేరేడుచర్లడిసెంబర్ 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ పుట్టినరోజు సంద ర్భంగా హుజూర్ నగర్ జనసేన ఇన్‌చార్జ్, లయన్స్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు సహకారంతో వికలాంగురాలు,కడుపేద స్థితిలో ఉన్న రోఖ్యా బేగంకు నెలకు సరిపడే కిరాణా సరుకులు శనివారం అంద జేశారు, లయన్స్ క్లబ్ సభ్యుడు రాచకొండ అంజయ్య ప్రతి నెల 10 కిలోల బియ్యం ఇవ్వడానికి ప్రకటించారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ లయన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, కోటేశ్వరరావు సోమయ్య, శ్రీను,అంజి, చింతలచెరువు సైదులు, కొప్పుల శీను, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సదస్సుకు తరలి వెళ్లిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలు

నేరేడుచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త



హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించేవందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం గుణ పాఠాలు కర్తవ్యాల సదస్సు కు శనివారం నేరేడుచర్ల సిపి ఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తరలి వెళ్లారు, ఈ కార్య క్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య , టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ హుజూర్నగర్ డివిజన్ సభ్యులువాసకరుణాకర్, షేక్ రజాక్, సైదులు పీడీయోస్ జిల్లా నాయకులు మాతాంగి విజయ్ పిఒడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు చందనబోయిన లక్ష్మీ, సయ్యద్ రేష్మ,శ్యామల , మరియమ్మ మల్లేశ్వరి ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నాయకులు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆట వస్తువులు అందజేత

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్27 ,ప్రభాతవార్త.



మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ పారుపల్లి చంద్రశేఖర్ లక్ష్మి భవాని దంపతులు విద్యార్థులు ఆడుకోవాలని వీలుగా ఉండేందుకు రూ.55,000 విలువ చేసే ఉయ్యాల, జారుడు బల్లను బహుకరించారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామ్మూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్ , కట్టా గోపాలరావు, వార్డు సభ్యులు పాపారావు ,అప్పారావు , సంజీవ్ గాంధీ , రేణుక ,ఉపేందర్ , అరిబండి అప్పారావు,శివరామకృష్ణ, భ్రమరాంబ, వెంకటేశ్వర రావు,రమేష్ రెడ్డి , కమల , గ్రామస్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఎస్సై నరేష్ ప్రతిభకు గుర్తింపు

## అందరి సహకారంతోనే సాధ్యమైంది

**గరిడేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గరిడేపల్లి మండలంలో పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించి విధి నిర్వహణలో తన ప్రతిభను చాటుకున్న ఎస్సై చలిగంటి నరేష్ పనితీరుకు ఉన్నతాధికారుల గుర్తింపు లభించింది. ఎన్నికల విధుల్లో సమర్థత, ముందస్తు ప్రణాళిక, కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లతో శాంతిభద్రతలను కాపాడినందుకు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఎస్సై నరేష్ కు క్యాష్ రివార్డు అందజేశారు. జిల్లాలోనే పెద్ద మండలంగా గుర్తింపు పొందిన గరిడేపల్లిలో సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతమైన గ్రామాలు ఉన్నాయని, వీటితోపాటు సమస్యాత్మకమైన గ్రామాలు ఎక్కువగా ఉండటంతో ఎన్నికల నిర్వహణ ప్రతిసారి పోలీసు శాఖకు సవాల్‌గా ఉంటుంది . ఎన్నికలు ఎప్పుడు జరిగినా సమస్యాత్మక గ్రామాల్లో ఏదో ఒక ఘర్షణ జరిగేది, ఈసారి జరిగిన ఎన్నికల్లో ఎక్కడా ఉద్రిక్తతలకు చోటివ్వకుండా, అన్ని గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో పోలింగ్ పూర్తయ్యేలా ఎస్సై నరేష్ ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాన్ని సాధించారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పోలీస్ శాఖ సమన్వయంతో చేపట్టిన చర్యలు ఫలితమిచ్చాయి. గ్రామాలలో బందోబస్తు,



నిరంతర పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ఏర్పాటు వంటి చర్యలతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. ఎస్సై చలిగంటి నరేష్‌కు క్యాష్ రివార్డు అందజేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ మాట్లాడుతూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది పూర్తి సహకారంతోనే తనకు ఈ రివార్డు దక్కిందని తెలిపారు. తనతోపాటు స్టేషన్ లో పనిచేసే సిబ్బంది అందరికీ ఈ ఘనత దక్కుతుందని ఆయన తెలిపారు. మండలంలో స్థానిక సర్పంచ్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీ నాయకులకు, పోలింగ్ సిబ్బందికి, మండల అధికారులకు, పోలీసు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పొనుగోడులో పారదర్శక పాలన అందించాలి

గరిడేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :



రాజకీయ చైతన్యవంతమైన పొనుగోడు గ్రామంలో నూతన పాలకవర్గం పారదర్శక పాలన అందించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, టెలికాం అడ్వైజర్ కమిటీ మాజీ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. పొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి 66 సంవత్సరాల కాలంలో పొనుగోడు లో జరిగిన ప్రతి గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో అనేక ఘర్షణలకు దారి తీసేదని, నేడు అలాంటి మసకబారిన చరిత్రను తిరగరాస్తు శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఘర్షణల్లో తావు లేకుండా సర్పంచ్ ఎన్నికలు జరగటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షలు కార్పన్యాలు, ఈర్ష, ద్వేషాలకు అతీతంగా పాలన సాగించి గ్రామాభివృద్ధి ధ్యేయంగా నూతన సర్పంచ్ కటకం వేణు ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం పనిచేసే ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు మనన పొందే విధంగా పాలన అందించాలని, గ్రామంలో పాలకవర్గం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. మొదట సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మలికంటి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పోకల వెంకటయ్య, షేక్ మీరా, మండవ వీరయ్య, గండ్ర వెంకటరెడ్డి, యువ నాయకులు బత్తిని శివ, కోల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదు

**చింతలపాలెం డిసెంబర్ (ప్రభాతవార్త) 27:** కర్ల రాజేష్ మృతికి కారకులైన ఎస్సై సురేష్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తల పెట్టిన రిలే నిరాహార దీ క్షలశనివారం 5 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి సస్పెండ్ ను అధికారికంగా ప్రకటించేంతవరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ధర్నాలు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంటాయని తెలియజేశారు. ఈ దీక్షకు సిపిఐ రాష్ట్ర కమిటీ



సభ్యులు ఉస్తేల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉంగరాల సైదా మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఆరోన్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల గోపి, బొంగరల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల నాయకులు రామారావు, నాగరాజు, ప్రభాకర్, శ్రీను, కొండలు, రాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త :** హుజూర్ నగర్



పట్టణంలో ని తిలక్ నగర్ కు చెందిన ప్రైవే ట్ టీచర్ గా పని చేస్తున్న బైరం వెంకయ్య అంతు చిక్కని వ్యాధితో 15 సంవత్సరాలుగా బాధపడి ఇటీవల మరణించారు. వారి కుటుంబం పేద కుటుంబం కావడంతో అంబేద్కర్ కమిటీ అధ్య క్షులు కోలపూడి యోహాన్ శని వారం ఆతని కుటుం బానికి రూ 2 వేల నగదు, 50 కేజీల బియ్యం ను అందజేశారు. ఈ కార్యక్ర మం లో అంబేద్కర్ సం ఘం గౌరవ అధ్యక్షులు కోల పూడి దయాకర్, మామిడి ఇమ్మానియేల్, ఏసురత్నం, కుడితోట్టి ఇర్మియా, దేవిడ్, అబ్రహం, కాంతయ్య, బాల స్వామి గోలి మంగయ్య, పాల్ రాజ్, సైదులు సందీప్ తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు రావాలని మంత్రికి ఆహ్వానం.

**మఠంపల్లి. డిసెంబర్ 27 ప్రభాతవార్త.** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ నుండి జరగనున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర భారీ



నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ గ్రామ సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు ఆలయ పూజారులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని ఉత్సవాలకు వస్తానని తెలిపినట్లు వారు తెలిపారు

# టోల్ యాజమాన్యం నిరక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

**మాడుగులపల్లి, డిసెంబర్ 27ప్రభాత వార్త**

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న, నామ్ ఎక్స్ ప్రెస్ వే లిమిట్, మాడుగుపల్లి టోల్ ప్లాజా యాజమాన్యం, రహదారి కీ ఇరు వైపుల వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడం, మాడుగుపల్లి సెంటర్ లో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలనీ, ఎన్ని సార్లు విన్నవించిన యాజమాన్యం పెడచేవిన పెట్టడం తో, గ్రామంలో రహదారిపై సెంటర్ వద్ద,ఈ మధ్య కాలంలోనే దాదాపు 8 మంది రోడ్డు ప్రమాదం తో మృతి చెందినట్లు, శనివారం 10: 30 గంటల సమయంలో గ్రామానికి చెందిన, కొండా నాగరాజు, మృతి చెందడం,మాడుగులపల్లి జీ పి బిల్ కలెక్టర్ తీవ్ర గాయల తో ఆసుపత్రిలో చేరడం తో, గ్రామస్థులు.మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలనీ, సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలనీ, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, టోల్ యాజమాన్యం నిర్లక్షానికి, నిరసనగా సర్పంచ్ ఆరూరి నరేష్, ఉప సర్పంచ్



మల్లేపల్లి వెంకన్న, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్, ఎరుకల వెంకన్న, ఎన్ టీ ఆర్, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.

# జర్నలిస్టులందరికీ ఒకే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి

**ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన జీవో 252 ని సవరించాలి .జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్.**



**సూర్యాపేట, డిసెంబర్27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ముగిసిన 2 సంవత్సరాల తరవాత నూతన నిబంధనల పేరిట తీసుకొచ్చిన జీవో 252 జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రూపకల్పన చేశారని టియుడబ్ల్యుజె(హెచ్ 143)జిల్లా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ విమర్శించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం తీసుకొచ్చిన నూతన జీవో 252 ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేసే విధంగా ఈ జీవోని తీసుకురావడాన్ని టియుడబ్ల్యుజె(హెచ్ 143) తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.గతంలో డెస్క్ జర్నలిస్టులు,సాధారణ జర్నలిస్టులకు అందరికి ఒకే విధంగా ఉన్న అక్రిడిటేషన్ కార్డుల స్థానంలో తాజాగా డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు, సాధారణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పేరిట జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో ఉందన్నారు.ఏ కార్డుతో ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత ఇవ్వక పోవడం,గతంలో ఉన్న సంఖ్య కంటే తక్కువగా తాజా జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు అయోమయంగా ఉన్న జీవోని 252 ని జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉండేలా తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, హరి కిషన్,బొజ్జ ఎడ్వర్డ్,చల్లా చంద్ర శేఖర్, ఊటుకూరి రవీందర్,రాపర్తి మహేష్,పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి,గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్,వల్దాస్ ప్రవీణ్,ఎ ఙీంద్ర,సైదిరెడ్డి, చారి,యాకయ్య,పురుషోత్తం,అయినాల శ్రీనివాస్,వీరన్న నాయక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైల్స్ అత్యంత ప్రమాదం

**ఆప్కఫైల్స్ అనుసరించి మొబైల్ యాప్స్ డౌన్లోడ్, ఇన్స్టాల్ చేయొద్దు.**
**ఇవి సైబర్ మోసగల్ల సృష్టి, మొబైల్ హ్యాక్ చేసి ఆర్థిక నష్టం కలిగిస్తారు**
**కె.నరసింహ, ఎస్పి**

**. సూర్యాపేట, డిసెంబర్ 27, ప్రభుత్వ వార్త:**

మొబైల్ ఫోన్స్ కు వాట్సప్ గ్రూపుల ద్వారా, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఏపీకే ఫైల్స్ సందేశం పంపించి వాటిని అనుసరించేలా చేసి మొబైల్ హ్యాక్ చేసి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తారు సైబర్ మోసగాళ్లు, ఏపీకె ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల ఎత్తుగడ మాత్రమే, ఏపీకే ఫైల్స్ అత్యంత ప్రమాదకరం వీటిని అనుసరిస్తూ మొబైల్ యాప్ లు డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చేస్తే సైబర్ మోసగాళ్ళు మొబైల్ డాటా దొంగిలించి హ్యాక్ చేసి ఆర్థిక నష్టం కలిగిస్తారు అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు మొబైల్స్ కు సందేశం రూపంలో వచ్చే ఏపీకె ఫైల్స్ ను ఎవరు డౌన్లోడ్ చేయవద్దు అని ఈ సందర్భంగా కోరారు. ఆర్టిఏ చలాన్, టిఎస్ పోలీస్ చలాన్ ప్రభుత్వ పథకాలు అంటూ వాట్సప్ గ్రూపుల ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసి వాటిని మొబైల్ ఫోన్స్ లో డౌన్లోడ్ చేసుకునేలా ప్రేరేపిస్తారు, ఏపీకే ఫైల్స్ ను మొబైల్ లో డౌన్లోడ్ చేస్తే మొబైల్ పూర్తిగా సైబర్ మోసగాళ్ల ఆధీనంలోకి వెళ్తుంది వారు మీ మొబైల్ ను వినియోగించి మీ బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును దొంగలిస్తారు, ఇలాంటి ఫైల్స్ ను ఎవరు నమ్మవద్దు అని సూచించారు. ఈ ఏపీకే ఫైల్స్ అనేవి సైబర్ మోసగాళ్ల సృష్టి అని తెలిపారు. వీటిని డౌన్లోడ్ చేసి అనుసరిస్తే ఫోన్ హ్యాక్ అయినట్లే. ఇటీవల సైబర్ మోసగాళ్లు కొత్త పన్నాగంతో ముందుకు వస్తున్నారు. పోలీస్ చాలన్,చాలన్, ప్రభుత్వ పథకాలు పేరుతో నకిలీ యాప్ ఫైల్ లింకులు పంపుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లింక్ను ఓపెన్ చేస్తే వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఫోన్ డేటా దొంగిలించే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి లింకులు క్లిక్ చేయకూడదు. అధికారిక సమాచారం కోసం మాత్రమే ప్రభుత్వ వెబ్సైట్లు, అధికారిక యాప్లు ఉపయోగించాలి. అనుమానాస్పద లింకులు, సందేశాలు అందిన వెంటనే వాటిని పోలీస్ శాఖకు తెలియజేయాలను ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసగాళ్ల పన్నాగాలకు లోనుకాకండి. మీ భద్రత కోసం అప్రమత్తంగా ఉండండి అన్నారు.



# బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య శనివారం తెలిపారు. వివరాలు ఇలా...నేరేడుచర్ల కి చెందిన రమావత్ రాకేష్ పుట్టి నరోజు సందర్భంగా స్నేహితులైన సాయి శివ, సురేష్, మనోజ్ లు శుక్రవారం రాత్రి బైక్ లపై మిర్యాలగూడకు వచ్చి కృష్ణపట్నం హోటల్లో భోజనం చేశారు. తిరిగి వెళ్తుండగా సురేష్ స్కూటీపై మనోజ్, సాయి శివలు కూర్చున్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ సమీపంలో స్కూటీ అదుపుతప్పి ముగ్గురు రోడ్డుపై పడిపోగా, మనోజ్ (26) తలకు చేతులకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్ తండ్రి పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



:మండలంలోని కొండమడుగు గ్రామంలో అయ్యప్ప సన్నిధానంలో కొండమడుగు మాజీ సభ్యురాలు బండమీది జ్యోతి శ్రీ రామ్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ రాజమల్లేష్ గురు స్వామి, సన్నిధానం గురు స్వాముల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ సుర్వివేణుగౌడ్, శివగల ఇస్తారి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతామందిర్లో శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి పూజలు

**.. ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

పట్టణం లోని గీతా మందిర్ శ్రీ కృష్ణ దేవాలయం లో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం సుదర్శన జరిపిన సుదర్శన యజ్ఞం పూర్ణహుతికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిధిగా హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భగవంతుని పై విశ్వాసమే భక్తి అని, భక్తితో కొలిచిన వారిపై ఎల్లపుడు దేవుని ఆశీస్సులు ఉంటాయన్నారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించు కోవాలని కోరారు. పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసిన స్వామి వారికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు బండారు కుశలయ్య లు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం జీయర్ స్వామివారు భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీదేళ్ల సత్యవేణి శ్రీనివాస్ ( ఆయిల్), మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రౌండ్లో అట్టహాసంగా ప్రారంభమైన టోర్నమెంట్..

**నాగార్జునసాగర్ ప్రభాతవా డిసెంబర్ 27**



నిత్యం నీటి అలలతో వేట సాగించే మత్స్యకారులు ,మైదానంలో బ్యాట్ పట్టి బౌండరీల వేట సాగించారు.మత్స్యకార యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు స్థానిక మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా సాగింది,ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవా నికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకూరి రాంబాబు,నందికొండ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,కలిసి రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్ను ప్రారంభించారు.ఏ.ఈ నెల 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు ఈ టోర్నమెంట్ కొనసాగనుంది,ఈ క్రీడ పోటీలలో పాల్గొనే జట్టులు,1) గంగపుత్ర,టీం కెప్టెన్ మైలపల్లి శ్రీను,2) ఓజి లయన్స్ టీం కెప్టెన్ సిహెచ్ దేవుడు,3) సాగర్ వారియర్స్ టీం కెప్టెన్ కారె బిన్నీ,4) సాగర్ సూపర్ కింగ్స్ టీం కెప్టెన్ కోడా శివాజీ,5) సాగర్ వేవ్స్ టీం కెప్టెన్ ఓ శివ,జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నా యి.క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.పోలీస్ గ్రౌండ్ అంతా క్రీడాకారుల కేరింతలు,ప్రేక్షకుల చప్పట్లతో మారుమోగిపోతోంది.

## నూతన అక్రెడిటేషన్ జీవో సవరణకై జర్నలిస్టుల డిమాండ్ కలెక్టరేట్ ముందు టి యు డబ్ల్యు జె ఆధ్వర్యంలో ధర్నా



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

నూతన అక్రెడిటేషన్ ల కోసం జారీ చేసిన జీవో నం.252ను సవరించాలని, జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు వినతి పత్రం సమర్పించారు. డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డ్ జర్నలిస్టులు అనే తేడా లేకుండా అందరినీ మీడియా అక్రెడిటేషన్ జర్నలిస్టులుగా గుర్తించే విధంగా, జర్నలిస్టుల ఉపాధి, గౌరవం, హక్కులను పరిరక్షించేలా జీవో నం.252ను సవరించి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఈ సందర్భంగా జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ ఎమ్. హనుమంతరావు హామీ ఇచ్చారు. అంతకుముందు జర్నలిస్టులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. తాజా జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, నాయకులు బూడిద శ్రీహరి, రాగి సహదేవ్, కళ్లెం సంపత్, పుట్ట హనుమంతు, చంద్రం గౌడ్, మహేందర్, గందమళ్ళ రాజు, మచ్చేందర్ , పాండురంగం , పందిరి రమేష్, నగేష్ , సత్యం గౌడ్, శిఖ సాయికిశోర్ గౌడ్, ఆరుట్ల కిషోర్, డంగు నరేందర్, అమర్నాథ్, కీసరీ కిషన్, ఉమా శంకర్, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో గడ్డివాము దగ్ధం

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు సాలె పిచ్చయ్య గడ్డివాము ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో శనివారం దగ్ధమైంది. 400 గడ్డిమోపులు ఈ ప్రమాదంలో దగ్ధం కాగా సుమారు 30 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు తెలిపారు. నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతు కోరారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**మర్రిగూడ డిసెంబర్ 21ప్రభాతవా**



శివన్నగూడెం గ్రామంలో శనివారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ప్రారంభించి, స్వయంగా మూగజీవాలకు మందు వేశారు. గొర్రెలు, మేకల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచితంగా ఈ నట్టల నివారణ మందులను అందిస్తోందని ఆయన తెలిపారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితే రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో హాజరై సహకరించారు.

## అంగవైకల్యాన్ని జయించి.. ఆదర్శంగా నిలుస్తున్న జంగయ్య

**మర్రిగూడ డిసెంబర్ 27 ప్రభాతవా**

శారీరక లోపం ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీయలేకపోయింది. అంగవైకల్యాన్ని జయించి స్వశక్తితో జీవనం సాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు తమ్మడపల్లి గ్రామానికి చెందిన కమ్మచిచ్చు జంగయ్య. ఆరోగ్య సమస్యల కారణంగా వైద్యులు ఆయన కుడికాలును మోకాలి వరకు తొలగించాల్సి వచ్చింది. అయితే ఆ పరిస్థితి ఆయనను అధైర్యానికి గురిచేయలేదు. కుటుంబ పోషణే లక్ష్యంగా జీవన పోరాటాన్ని కొనసాగిస్తూ ఆటో నడుపుకుంటూ, గ్రామ గ్రామాలకు వెళ్లి ముగ్గులు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ శ్రమను నమ్ముకుని జీవిస్తున్న జంగయ్య కష్టజీవితానికి పలువురు గ్రామస్తులు ప్రశంసలు తెలుపుతున్నారు. ప్రభుత్వ సహాయం లేకుండానే స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన జీవన పోరాటం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. అయితే తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి అంగవైకల్య పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని జంగయ్య కోరుతున్నారు. కనీస భద్రత కల్పిస్తే తనలాంటి వికలాంగులకు జీవితం మరింత ధైర్యంగా ముందుకు సాగుతుందని ఆయన అభిప్రాయపడుతున్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపి క



**తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ కు చెందిన నలుగురు అమ్మాయిలు రాష్ట్రస్థాయి కబడి సీనియర్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. ఎన్నికైన అమ్మాయిలు దాసారం రాధిక ,ఆకుల సాత్విక, గౌరబోయిన ప్రవల్లిక, గొడుగు భాష్వినీలు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో అంబేద్కర్ స్టేడియంలో జరిగే 72వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

## గిరిజన తండా కు ఇంటర్నల్ లైటింగ్ పోల్స్ ఐలయ్యకు సర్పంచి రాంజీ..కృతజ్ఞతలు

**. రాజపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం గిరిజన తండా పుట్టగూడెం గ్రామానికి ఇంటర్నల్ లైటింగ్ పోల్స్ వారం రోజుల్లో ఏర్పాటు కానున్నాయని మంజూరీ చేయించిన ప్రభుత్వ ఆలయం ఎమ్మెల్యేకు సర్పంచ్ రాంజీ నాయక్ కృతజ్ఞతలు చెప్పారు. శనివారం ఆయన వివరాలు చెబుతూ తండా ప్రజలజీవితలో చీకటి నుండి వెలుగులు తీసుకురావడం తన లక్ష్యమని రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు. బీర్ల ఐలయ్య నీ కలిసి పుట్టగూడెం గ్రామంలో ఇంటర్నల్ లైటింగ్ కొరకు పోల్స్ ను మంజూరు చేయించమని కోరగానే వెంటనే స్పందించి ఎస్సీ కి లెటర్ ద్వారా, ఫోన్ చేసి చెప్పిగా వారమురోజులో వేయిస్తానని హామీ ఇచ్చినారన్నారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ మాట్లాడుతూ 15 పోల్స్, వైర్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంజూరి చేయించారని చెప్పారు. కోరిన వెంటనే స్పందించిన బీర్ల ఐలయ్యకు ప్రజల పక్షాన సర్పంచి రాంజీ కృతజ్ఞతలు చెప్పారు.

## సర్పంచి ఉపసర్పంచ్ లను సత్కరించిన గొంగిడి దంపతులు.



**.... రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం బొందుగుల గ్రామ సర్పంచి పయ్యావుల ఎల్లయ్య ఉపసర్పంచ్ అభిద్ లను శనివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా సత్కరించారు. టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్ లతోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేసిన కృషిని గొంగిడి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా కొప్పుల



**మోటకొండూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

మండలంలోని కొండాపూర్ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డిని మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎంపిక చేసినందున తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శెట్టయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



**తుర్కపల్లి డిసెంబర్ 27 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు సుంకరి శెట్టయ్య మరణించడంతో ఆయన పార్థవదేహానికి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్య గౌడ్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకరి శెట్టయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. సెట్టయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దిక్కు నాయక్, సర్పంచ్ సీతరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధి రైతుల సౌకర్యాలకు కృషి



**.ఆలేరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త:**

వ్యవసాయం మార్కెట్ కమిటీ అభివృద్ధి రైతుల సౌకర్యాలకు కృషి చేస్తున్నామని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆలేరు వ్యవసాయం మార్కెట్ కార్యాలయం లో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అభివృద్ధి రైతుల సౌకర్యాలు భవిష్యత్తు కార్యాచరణ పై విస్తృతంగా చర్చించారు మార్కెట్ యార్డ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు నూతన గోదాం నిర్మాణం పురోగతిపై సభ్యులు చర్చించారు గోడౌన్ నిర్మాణం పూర్తయితే రైతులకు నిలువ సౌకర్యం మెరుగవుతుందని అన్నారు మార్కెట్ యార్డ్ నుంచి ఇతర రాష్ట్రాల్లోని మార్కెట్ యార్డులను సందర్శించి అక్కడ అమలవుతున్న ఆధునిక విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించారు దీని ద్వారా ఆలేరు మార్కెట్ అభివృద్ధికి కొత్త ఆలోచనలు తీసుకురావచ్చు అని అన్నారు సీసీఐ కేంద్రాల నిర్వహణపై కూడా సమావేశంలో చర్చించారు రైతులకు ఇబ్బందులు లేకుండా సీసీఐ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు మార్కెట్ యార్డులో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులు మౌలిక వసతుల కల్పన విస్తృతంగా చర్చించారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పచ్చిపట్ల మదర్ గౌడ్, డైరెక్టర్ లు ఎగ్గిడి యాదగిరి, చిలుక కిష్టయ్య, గుండ్ల గూడెం సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, సెక్రటరీ పద్మజ, అడిషనల్ సెక్రెటరీ దివ్య, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు



మర్రిగూడ డిసెంబర్ 27 ప్రభాతవా

ఇటీవల దామెర భీమనపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన జిల్లా అలివేలు, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన యలగపల్లి లింగయ్య లను జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్, ఉదావత్ లచ్చిరాం ఘనంగా సన్మానించారు. మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాట్రావత్ ఫరంగి, గిరి వెంకటయ్య, సభావత్ వెంకట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామంలోని బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సహకరించాలని, అలాగే పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ఎలగలగూడెంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్ పంపిణీ



మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 27 ప్రభాతవా

శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన రూ.60,000/ ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీళినీ) చెక్‌ను శుక్రవారం ఎలగలగూడెం గ్రామంలో సర్పంచ్ తీర్పారి నాగమణి ఆంజనేయులు చేతుల మీదుగా ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అవసరమైన వారికి తక్షణ సహాయం అందేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగలగూడెం గ్రామ ఉపసర్పంచ్ దాం మంజుల శ్రీశైలం, వార్డు సభ్యుడు దాం రామకృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీర్పారి ఆంజనేయులు, కొమ్ము మహేష్, దాం ఎట్టయ్య, తీర్పారి రాజు, తీర్పారి నాగరాజు, తీర్పారి శ్రీశైలం, తీర్పారి చింటూ, తీర్పారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా మార్చకండి

**తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకండి**

**ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లాడ సర్పంచ్ విజ్ఞప్తి**

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విద్యను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు వ్యాపారంగా మార్చవద్దని తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక యూనివర్శల్ విద్యాలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్న తల్లిదండ్రులు పేదరికంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యాబోధన బాగుంటుందని ఆలోచనతో ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తుండగా ఇదే అదునుగా భావించి కొంత మంది కొన్ని ప్రైవేట్ పాఠశాలలు దోపిడికి



పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై ఉపాధ్యాయులే ఉన్న తమ పిల్లలు ప్రైవేట్ పాఠశాలలల్లోనే చదివితే ప్రయోజకులు అవుతారని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తుండగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తక్కువ జీతాలతో ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక యూనివర్శల్ పాఠశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజు తిరిగి ఇవ్వడం



శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి చేతులమీదుగా విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్, టికె. ప్రసన్నన్, మేరీ సోఫియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం యాజమాన్యం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించారు.

## నట్టలనివారణ మందుల పంపిణీ



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల మేకల నట్టలనివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతులు, గొర్రెల పెంపకదారులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. గొర్రెలు, మేకల్లో నట్టల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు ఈ మందులు ఎంతో ఉపయోగకరమని పశు వైద్య అధికారులు తెలిపారు. రైతులు, పెంపకదారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మంతెన రాజేందర్, పశు వైద్య సిబ్బంది జె.వి.ఓ. గంగా జమున, ఓ.యస్. రాజం, గ్రామంలోని గొర్రెలమేకల పెంపకదారులు పాల్గొన్నారు.

## సాయిబాబా భక్తులకు పొట్టేటి అన్నదానం

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



శ్రీ షిరిడి సాయిబాబా భక్తులకు తల్లాడ మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా, పెదవేగి మండలం, లక్ష్మీపురంకు చెందిన భక్తులు 1050 కిలోమీటర్లు షిరిడి సాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టి, పాదయాత్రగా వస్తున్న భక్తులకు పొట్టేటి జనార్ధన్‌రెడ్డి దంపతులు కూడా రోడ్డు పక్కనే సాయిభక్తులకు అన్నదానం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారికి స్వాగతం పలికారు. 45 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుందని భక్తులు తెలిపారు.

## యూరియా అమ్మకాలు, కొనుగోళ్ళు పూర్తిగా యూరియా యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలి

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆదేశాల మేరకు యూరియా అమ్మకాలు, కొనుగోళ్ళు పూర్తిగా యూరియా యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి యండి. తాజుద్దీన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. యూరియా కొనాలనుకున్న రైతులు ఈ నెల 29 నుండి ఫెర్టిలైజర్ (యూరియా) యాప్ ద్వారా ముందస్తుగా యూరియా బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. యాప్ ద్వారా బుక్ చేసిన రైతులకే యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని ఏఓ కోరారు.

## పలువురి పై దాడి కేసు నమోదు..

ప్రభాతవార్త ఖమ్మం రూరల్.

దాడి కేసులో పలువురి పై రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఎర్షాద్ అబ్మద్ అహ్మద్ కుటుంబ సభ్యులు ఈ నెల 24 రాత్రి రూరల్ మండలం బైపాస్ నందు గల రామ్లీలా ఫంక్షన్హాల్లో ఓ వివాహ వేడుకకు వచ్చారు. ఈ ఫంక్షన్లో పాత కక్షలను మనస్సులో పెట్టుకుని బంధువులైన ఆసియా, సుమయ, మహ్మద్ నజీర్ అహ్మద్ , అజ్రా, ఫర్హానాలు , రుబీనా , నేహాల్లు కసిలి , ఎర్షాద్ అహ్మద్ తో పాటుగా వాళ్ల అక్కల పై దాడి చేసి గాయపరచడంతో కాకుండా చంపుతామని బెదిరించారు . ఈ ఘటనలో గాయపడ్డ మహ్మద్ ఎర్షాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు పై వ్యక్తులకు దాడి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ ముష్కరాజు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోనకంటి ప్రమోద్ రావు తండ్రి దోనకంటి కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, పోరుమల్ల గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చొప్పరి రాజు తల్లి చొప్పరి రాజుగంగు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెం టగ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఏలేటి తిరుపతిరెడ్డి, మహమ్మద్ అజీముద్దీన్, చిట్యాల రాజేందర్, జలంధర్ గౌడ్, ముద్రకోళ్ల శ్యామ్, తాండ్ర మధు, సోమనపల్లి అరవింద్, భోప్పారపు రాములు, మూడపల్లి మల్లేష్, చొప్పరి





నవీన్, బొమ్మెన నరేష్, బేతి రాజేందర్ తదితరులు ఉన్నారు.భీమారంలో.... భీమారం, ప్రభాతవార్త : భీమారం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన బత్తుల వెంకమ్మ, యాటకర్ల రాజం, గోపు చిన్న భూమయ్య, బొబ్బుల హనుమంతు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి మానసిక ధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గజోజి చారి, అజిత్ రావు, నల్ల గంగారెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూట్ల ప్రభాకర్, ఆది రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లోక జలపతి రెడ్డి, లింగంపేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.